తెలంగాణ పవర్

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 286 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | బుధవారం, సెప్టెంబర్ 09, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

మేడ్చల్ : హకీంపేట్ దాటిన తర్వాత కేటీఆర్ తో పాటు హరీష్ రావు మరియు పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ప్రతి ఒక్కరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిచారు. పోలీసుల తీరుకు నిరసనగా కేటీఆర్ మరియు పార్టీ నేతలు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ గుండాలను, నగర బహిష్కరణ చేసిన రౌడీలను, పోలీసులు దగ్గరుండి కెసిఆర్ ఫామ్ హౌస్ మీదకి పంపుతున్నారు. కానీ, మా ఇంటికి నేను వెళ్తే నాతో పాటు మా పార్టీ సభ్యులను ఆపుతున్నారు. పోలీసులే దగ్గరుండి కేసీఆర్ ఇంటిపైన దాడికి తోవ చూపిస్తున్నారు. బారికేట్లు పెట్టి మరి కాంగ్రెస్ గుండాలను పంపుతున్నారు. కేసీఆర్ ఇంటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను, ఎమ్మెల్యేలను పంపిస్తున్నారు. పక్క జిల్లాల నుంచి వచ్చిన భారీ జనాలను కూడా కేసీఆర్ గారి ఇంటివరకు పంపిస్తూ మా పార్టీ నేతలను అడ్డుకుంటున్నారు. ఇదేక్కడి న్యాయం? కేసీఆర్ గారికి ఏం జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగమే తీసుకోవాలి. ఆయన ఇంటిపై ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండం అవుతదని అన్నారు.

సెప్టెంబరు 11న మోదీ-పుతిన్ భేటీ



ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 11న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కానున్నారు. ఈ నెల 12-13 తేదీలలో దిల్లీలో భారత్ అధ్యక్షతన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఆ సమావేశానికి ముందు ఇరువురు దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. భారత్ తమకు వ్యూహాత్మక భాగస్వామి అని.. ఇరుదేశాల మధ్య భద్రత, అంతరిక్షం, ఇంధనం, రవాణా, సైన్స్ అండ్ టెక్నాలజీ సహా పలు రంగాలలో సహకారం విస్తరిస్తోందన్నారు.

ఇరుదేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశంలో వాణిజ్యం, ఆర్థిక సంబంధాలకు పెద్దపీట వేయనున్నారని దిమిత్రి పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం, గల్ఫ్ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం వంటి విషయాలపైనా చర్చలు జరిపే అవకాశం ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ మధ్యవర్తిత్వం వహించడం తమకు అంగీకారమేనని తెలిపారు. యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఉక్రెయిన్‌తో చర్చలు తిరిగి ప్రారంభించడానికి అమెరికా చర్యలు తీసుకుంటోందన్నారు.

బ్రిక్స్ ఇప్పుడు ఒక భారీ కూటమి..

బ్రిక్స్ కేవలం ఒక సాధారణ సంస్థ మాత్రమే కాదని..అదొక ప్రధాన ప్రపంచ కూటమి అని దిమిత్రి అభివర్ణించారు. ఈ కూటమి మరింత విస్తరించాలని రష్యా కోరుకుంటోందన్నారు. బ్రిక్స్ సమావేశాల్లో మరిన్ని దేశాలు పాల్గొంటే బాగుంటుందని.. ఇతర దేశాలను ఆహ్వానించడానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

భారత్‌తో అణు సహకారంపై దృష్టి..

రష్యా-భారత్ సహకారంలో అణు శక్తి ఒక కీలక రంగమని దిమిత్రి పేర్కొన్నారు. 'అణు రంగంలో రష్యా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ప్రపంచంలోని అన్ని దేశాల కంటే మేమే ఎక్కువ అణు విద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నాం. భారత్‌లో కుడంకుళం ప్రాజెక్ట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భారత్‌లో నిర్మించబోయే మరో కొత్త ప్లాంట్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు.

సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి
స్పీకర్ ను పరామర్శించిన



హైదరాబాద్: శాసనసభ ఎదుట సోమవారం జరిగిన దురదృష్టకమైన పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని పరామర్శించారు.

శాసనసభ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజు అసెంబ్లీ ఆవరణలో సభాపతి పట్ల అసభ్యకరమైన పదజాలంతో దూషించడమే కాకుండా అధికారులపై దాడులకు పాల్పడిన సభ్యుల ప్రవర్తన అనుచితంగా, తెలంగాణ సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన సంఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు స్పీకర్ ని ఓదార్చారు

అసెంబ్లీ ఎదుట జరిగిన దురదృష్టకర పరిణామాలపై పత్రికలు, అన్ని మీడియాలు ప్రముఖంగా ప్రచురించడమే కాకుండా టీవీల్లో ప్రసారం చేశాయి. స్పీకర్ ని వ్యక్తిగతంగా దూషించటంతో శాసనసభా వేదికగా వారు కంటతడి పెట్టుకున్న దృశ్యాలు చూసి ముఖ్యమంత్రి గారు ఆవేదన చెందారు.

మంగళవారం అసెంబ్లీకి రాగానే ముఖ్యమంత్రి నేరుగా స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు. స్పీకర్ ని ఓదార్చి జరిగిన సంఘటనలపై విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధ్యులపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని స్పీకర్ కి తెలియజేశారు.

ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు



హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన చైర్మన్.. సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది.

అంతకుముందు శాసనసభ కూడా తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. "స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది. సభామర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోంది. మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోంది. బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తనను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలి. శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నిబంధనలకు అనుగుణంగా మండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలి" అని శాసనసభ తీర్మానించింది.

మహిళలకు అవమానాలపై రచ్చ
స్పీకర్ వర్సెస్ హరీష్ రావు




హైదరాబాద్, సెప్టెంబర్ 8: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ వద్ద జరిగిన అమానుష ఘటనపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, అక్కాచెల్లెమ్మలకు జరిగింది చూస్తే గుండె తరుక్కుపోతుందని హరీష్ రావు అన్నారు. అయితే అవమానం జరిగింది నీ తల్లికి కాదు, మా అమ్మకు అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై జరిగిన దాడిలో పోలీసులపై చర్యలను మంత్రి శ్రీధర్ బాబు పరిశీలిస్తామని అన్నారు. సబితక్క గొంతునొక్కారు, మగ పోలీసులు ఈ పని చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే.. దీనిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సునీతా లక్ష్మారెడ్డిని చీర లాగి అవమానిస్తే.. ఆ పోలీసులపై చర్యలు తీసుకోవడానికి బదులుగా వీరిపైనే కేసులు నమోదు చేసి వేధించడం ఏంటని ప్రశ్నించారు.బాధితులకు న్యాయం చేయాల్సిందిపోయి, వారిపై కేసులు నమోదు చేసి వేధించడంపై హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇది గౌరవసభ కాదని, కౌరవ సభగా మారిందంటూ మండిపడ్డారు. ఆనాడు కౌరవులకు పట్టిన గతే మీకు వడుతుందని, ఈ విషయాలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురించి మాట్లాడుతూ.. మీరంటే నాకు చాలా గౌరవం, చాలా ఇష్టం. చాలా ఏళ్ల నుంచి సభలో మీతో కలిసి పనిచేశాం. ఎమ్మెల్సీ తాతా మధు తాను స్పీకర్‌ను ఉద్దేశించి ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. ఒకవేళ మీరు మిమ్మల్ని అన్నారని భావిస్తే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానంటూ విచారం వ్యక్తం చేశారు. మీ ప్రభుత్వానికి నిజంగానే ఎస్సీ, ఎస్టీలపై చిత్తశుద్ధి ఉంటే డిక్లరేషన్ ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయకుండా తాళం ఎందుకు వేశారో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మహిళా ప్రజాప్రతినిధులను ప్రభుత్వం గౌరవిస్తుంది. సభాధ్యక్షుడిగా నాకు కూడా గౌరవం ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అయితే మహిళా ఎమ్మెల్యేలపై కేసులు పెట్టారని హరీష్ రావు ప్రస్తావించగా.. మీరు చెప్పింది మేం విన్నాం. మేం చెప్పింది కూడా వినండి. హరీష్ రావు మీకు కాదు, నాకు ఉండాలి ఆవేశం. వాళ్లు అన్నది నీ తల్లిని కాదు, నా తల్లిని అవమానించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీలు నాకు సోదరిమణుల్లాంటి వారు. వారిపట్ల నాకు గౌరవం ఉంది. నా తల్లిని మాటలు అన్నారు, అనుచిత వ్యాఖ్యలు చేశారు దీనికి ఏం సమాధానం చెబుతావు హరీష్ రావు అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభలో గట్టిగానే ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద సోమవారం నాడు సభ్యుల తీరుపై మంత్రి సీతక్క అసెంబ్లీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీసుల ముందు బట్టలు విప్పాల్సిన అవసరమేంటని, స్పీకర్‌ను, ఆయన తల్లిని దూషించడం కరెక్టేనా అని నిలదీశారు. పోలీసులపై దాడి చేసిన, స్పీకర్‌ను దూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభలో రూల్స్ తెచ్చిన ఖీూ నేతలే వాటిని ఉల్లంఘిస్తూ అసభ్యకర భాషతో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అయితే, తమ చీరలు లాగి కొట్టారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. నిజంగా దాడి జరిగితే విచారించి బాధ్యులైన పోలీసులపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని సీతక్క స్పష్టం చేశారు.

ఆ ఇద్దరు నేతలు అరెస్ట్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతలు చివరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల అరెస్టుకు దారితీశాయి. అసెంబ్లీ గేటు వద్ద భద్రతా సిబ్బందితో తోపులాట , స్పీకర్ వ్యవస్థను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ కుమార్ రెడ్డిలను సైఫాబాద్ పోలీసులు మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో సభాపతి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించడం మరియు విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అడ్డుకున్నారనే ప్రధాన ఆరోపణలపై ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.సభాపతిపై తీవ్రస్థాయిలో కులదూషణకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఎమ్మెల్సీ తాతా మధుపై తీవ్రమైన సెక్షన్ల కేసులు నమోదయ్యాయి. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై భారతీయ నశిత్ సంహిత (ఖూూ) సెక్షన్ 352 (3/5) తో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం (ూఅ/ూ ఖనీం ంఖబి) కింద సెక్షన్లు 3(1)(తీ), 3(2)(లజీ), 3(2)(లతితి) ప్రకారం కేసు నమోదు చేశారు. మరోవైపు పోలీసులు, భద్రతా సిబ్బందిపై భౌతిక దాడికి పాల్పడటం, విధి నిర్వహణకు భంగం కలిగించారనే ఆరోపణలపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిపై కూడా తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.ఈ అరెస్టుల పరిణామంతో శాసనమండలిలో రాజకీయం మరింత వేడెక్కింది. అసెంబ్లీ , శాసనమండలి ప్రాంగణంలో ప్రతిపక్ష నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, నిబంధనలను ఉల్లంఘించి గౌరవప్రదమైన స్పీకర్ స్థానాన్ని కించపరిచిన ఎమ్మెల్సీలపై చట్టసభల నుండి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది. సభా హక్కుల ఉల్లంఘన కింద శాసనమండలిలో తీర్మానం ప్రవేశపెట్టి వారి సభ్యత్వంపై వేటు వేసేందుకు లేదా నస్పెన్షన్ విధించేందుకు కాంగ్రెస్ సర్కార్ వేగంగా పావులు కదుపుతోంది.ప్రభుత్వ వ్యూహాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధిష్ఠానం కూడా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏకపక్ష తీర్మానాలను మండలిలో తమకున్న సంఖ్యాబలంతో ఓడించాలని భావిస్తున్న గులాబీ దళం, తమ ఎమ్మెల్సీలందరికీ అత్యవసరంగా త్రీ-లైన్ విప్ జారీ చేసింది. మండలిలోని 17 మంది బీఆర్ఎస్ సభ్యులంతా ఓటింగ్‌కు తప్పనిసరిగా హాజరై పార్టీ లైన్ ప్రకారం వ్యవహరించాలని స్పష్టం చేసింది. ఒకవైపు ఎమ్మెల్సీల అరెస్టులు, అట్రాసిటీ కేసులు.. మరోవైపు శాసనమండలిలో విప్‌ల యుద్ధంతో తెలంగాణ రాజకీయం హైవోల్టేజ్‌లో సాగనుంది.

పరువునష్టం కేసులో రాహుల్‌కు ఎదురుదెబ్బ..
పిటిషన్ కొట్టివేసిన బాంబే కోర్టు



న్యూఢిల్లీ ప్రధాని మోదీపై అనుచిత వాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నమోదైన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. పరువునష్టం కేసును కొట్టివేయాలంటూ రాహుల్ వేసిన పిటిషన్‌ను బాంబే హై కోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన విచారణ యథావిధిగా కొనసాగనుంది.రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు ఒప్పందానికి సంబంధించిన వివాదం నేపథ్యంలో ప్రధానిని రాహుల్‌గాంధీ .. 'కమాండర్ ఇన్ థీఫ్' అని పేర్కొంటూ సోషల్‌మీడియాలో, సభలలో వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ కార్యకర్త మహేష్ శ్రీమల్ పరువునష్టం కింద బాంబే హైకోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. దీంతో పరువు నష్టం కేసులో క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను బాంబే హైకోర్టు కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

బీఆర్ఎస్ దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులకు మంత్రి సీతక్క పరామర్శ



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దాడిలో గాయపడ్డ మహిళా పోలీసులను మంత్రి సీతక్క పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మంత్రికి మహిళా పోలీసు అధికారులు వివరించారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసభ్యంగా తాకారని.. దానికి సంబంధించిన విజువల్స్ చూపించి.. సీతక్కకు మహిళా పోలీసులు ఫిర్యాదు చేశారు.మా డ్యూటీలు మేము చేస్తుంటే టీ షర్టులు విసిరేసి మీది మీదికి వచ్చారు.విధి నిర్వహణలో మేము చాలా ఇబ్బందులు పడ్డాం' అని మహిళా పోలీసులు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక అంతు చూస్తామని బెదిరించారని ఆవేదన చెందారు. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఫొటోలు, విజువల్స్ చూసి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి డ్యూటీలు చేయాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో మహిళా పోలీసులకు మంత్రి ధైర్యం చెప్పారు. ధైర్యంగా ఉండండి మా ప్రభుత్వం అండగా ఉంటుంది. మీ డ్యూటీ మీరు చేయండి. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు' అని సీతక్క భరోసా ఇచ్చారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

బుధవారం, సెప్టెంబర్ 09, 2026

జటిలమైన రాజకీయ భవిష్యత్తు!

ఏదీ తెగేదాకా లాగోద్దనేది పెద్దల వాదన. సమస్యను చిన్నదిగా ఉన్నప్పుడే సామరస్యంగా పరిష్కరించుకుంటే అన్ని సర్దుకుంటాయి. కానీ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉంది. పరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు. పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే. కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది. ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి. సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు.తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు.మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారా అన్నది కాలమే చెప్పాలి. మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు.

- ఎడిటర్

ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్' ప్రారంభం

- బ్రాండ్ అంబాసిడర్లుగా హర్భజన్ సింగ్, సురేష్ రైనా - 32 జట్లు, 127 మ్యాచ్‌లు..



హైదరాబాద్, సెప్టెంబర్ 8, 2026: భారత సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి చేర్చే లక్ష్యంతో 'ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్' రెండో సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. తొలి సీజన్‌తో పోలిస్తే దాదాపు మూడు రెట్ల విస్తృతితో దేశవ్యాప్తంగా 32 జట్లు, 127 మ్యాచ్‌ల భారీ షెడ్యూల్‌ను లీగ్ నిర్వాహకులు ప్రకటించారు. ప్రముఖ క్రికెట్ దిగ్గజాలు హర్భజన్ సింగ్, సురేష్ రైనా బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వీక్షకులకు చేర్చేందుకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, స్ట్రీనాక్స్, మైఆసియా వంటి సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్ రాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం సాఫ్ట్‌బాల్ క్రికెట్‌ను ప్రజలు గుర్తించేలా చేయడానికి ప్రయత్నించేవాళ్లమన్నారు. ఇప్పుడు మా వద్ద 32 జట్లు ఉన్నాయన్నారు. చాలా జట్లలో చిన్న చిన్న పట్టణాల నుంచి ఆటగాళ్లు వచ్చారన్నారు. సీజన్ 2 ప్రత్యేకత ఇదేనన్నారు. ఈ సందర్భంగా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మాట్లాడుతూ లీగ్ ఎంత పెద్దదైతే అంత ఎక్కువ మంది యువ ఆటగాళ్లకు గుర్తింపు దక్కే అవకాశం ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా సోనీ స్పోర్ట్స్ ఏవీపీ కౌశిక్ కల్లూరి మాట్లాడుతూ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో కేవలం ఒక ఆటను టెలివిజన్‌లో ప్రసారం చేయడమే కాదన్నారు. ఈ ఆటకు ఒక ప్రత్యేకమైన నేపథ్యం ఉందన్నారు. ఎందుకంటే, ఇది అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లకు పెద్ద వేదికపై తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. సీజన్ 2 ఇంత భారీ స్థాయిలో విస్తరిస్తున్న తరుణంలో ఈ ప్రయాణంలో భాగస్వాములు కావడం, ఈ క్రీడను మరింత విస్తృతమైన ప్రేక్షకులకు చేర్చడంలో సహాయపడటం మాకెంతో ఉత్సాహాన్నిస్తోందని తెలిపారు. మా అనుబంధం ఆటగాళ్లకు, జట్లకు క్రీడకు మరింత గుర్తింపును తెస్తుందని, దేశవ్యాప్తంగా మరింత మంది యువ క్రికెటర్లు ఈ క్రీడలో తమకూ ఒక స్థానం ఉందనే నమ్మకాన్ని కలిగించేలా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మైఆసియా ప్రతినిధి నూరుల్ అమీన్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక్క సీజన్‌కు మాత్రమే పరిమితమైన స్పాన్సర్‌షిప్ కాదన్నారు. భారతదేశంలో సాఫ్ట్‌బాల్ క్రికెట్ వృద్ధిపై పెట్టిన దీర్ఘకాలిక పెట్టుబడి అని స్పష్టం చేశారు.

జాతీయ, అంతర్జాతీయ టెలివిజన్ ప్రేక్షకులకు అందించేందుకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ అధికారిక ప్రసార భాగస్వామిగా ఉంది. దేశవ్యాప్తంగా 1500 పైగా స్ట్రీన్లలో ఈ మ్యాచ్‌లను ప్రదర్శించడానికి స్ట్రీనాక్స్ అధికారిక స్ట్రీనింగ్ భాగస్వామిగా వ్యవహరించనుంది. ఇక అంతర్జాతీయ లీగ్‌గా విస్తరించడంతో పాటు వాణిజ్యపరంగా క్రీడా ప్రాపర్టీగా తీర్చిదిద్దే బాధ్యతతో మైఆసియా వ్యూహాత్మక భాగస్వామిగా జతకట్టింది. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి, ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రికెట్ లీగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బీహెచ్ అనిల్ కుమార్, వైస్ చైర్మన్ సంజీవ్ సింగ్ పాల్గొన్నారు.

డిండి ప్రాజెక్టు రద్దు చేయాల్సిందే

-పాలమూరు పేరు చెప్పే ఉద్యమాలు, రాజకీయాలు, పదవులు... -నీళ్లు మాత్రం ఇప్పటికీ ఎందుకు రావడం లేదు

-14 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇవ్వండి 14 అసెంబ్లీ సీట్లను గెలిపిస్తాం

-ఈ నెల 12న మహా ధర్నా : పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ



నాగర్ కర్నూల్ జిల్లా : ప్రతినిధి తెలంగాణ పవర్: సెప్టెంబర్ -8: పాలమూరు పేరు చెప్పి ఉద్యమాలు, రాజకీయాలు చేసి పదవులు పొందుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరగడంలోనూ పాలమూరు పాత్ర ఉందని...కానీ పాలమూరుకు నీళ్లు రావడం లేదని, నీటి వాటా హక్కులేని అదనంగా నల్గొండకు నీళు తరలిస్తుంటే ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పెండింగ్లోనే ఉంటున్నాయని, కానీ పాలమూరు ప్రజాప్రతినిధులు నోరు తెరవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తే 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టు సాధన సమితి నాయకులు మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... పాలమూరు పేరు చెప్పే ఉద్యమాలు, రాజకీయాలు చేశారని అన్నారు. 2009లో కేసీఆర్ పోటీ చేస్తే పాలమూరు ప్రజలు ఆహ్వానించి గెలిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యోగులు కూడా కష్టపడ్డారని అన్నారు. జూరాల నీళ్లు ఎత్తిపోసుకునే అవకాశం లేదన్నారు. మనం వరద జలాలు ఎత్తిపోసుకునే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం ఆగ్నేయ ప్రాంతంలో 35వేల కోట్ల అంచనాతో ప్రాజెక్టు చేపట్టిందని, పాలమూరు రంగారెడ్డి 30వేల కోట్లు ఖర్చు పెట్టిందని, 30 ఎకరాలకు నీళు ళ ఇవ్వాలా అన్నారు. గత దీ=నా ప్రభుత్వం ఎన్నికల ముందు ఒక పంపు ప్రారంభించి 90 శాతం పనులు అయ్యాయని చేతులు దులిపేసుకున్నారని అన్నారు. ఉద్దండాపూర్ లిఫ్టులో కేవలం 5 పంపులు మాత్రమే ఉన్నాయని, మరి లక్ష్మీదేవిపల్లికి ఎలా నీళ్లు వస్తాయి అన్నారు. ఈ పనులపై అప్పుడు ప్రశ్నించినందుకు ఇప్పుడు లక్ష్మీదేవిపల్లి పనులకు భూసేకరణ చేపడుతుందని అన్నారు. లక్ష్మీదేవివల్లికి నీళ్లు తరలించేలా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2005 సంవత్సరంలో చేపట్టిన కల్వకుర్తి ప్రాజెక్టులో చివరి ఆయకట్టుకు నీరు అందలేదని, అలా చేసినప్పుడే ప్రాజెక్టు మొత్తం పూర్తి అయినట్లు అన్నారు. కల్వకుర్తి పూర్తి అయినా రిజర్వాయర్లు లేవని, అదే పేపర్లలో మాత్రమే ఉన్న

పాలమూరు ప్రాజెక్టు పరిధిలోని నల్గొండలో మాత్రం సింగరాజుపల్లి, ఎర్రవల్లి, గోకరం, ఇర్విన్, గొట్టిముక్కల, చింతపల్లి,కిష్టరంపల్లి,శివన్నగూడెంలాంటి లిఫ్టులు నిర్మించారని అన్నారు. పాలమూరు జిల్లాలో 40 లక్షల ఎకరాలు ఉంటే పూర్తి ఆయకట్టుకు నీళ్లు రావడం లేదని, దీనిపై

పాలమూరు ప్రజాప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలని, ఇప్పటికైనా ప్రజల ముందుకు రావాలని, పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై నోరు విప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు డిండి ఆపి పాలమూరుకు కృష్ణ నదిలో నీటి వాటా దక్కేలా, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయించాలని అప్పుడు కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో 14 సీట్లలో గెలిపిస్తాం అన్నారు.

నల్గొండకు నీళ్లు తరలించడాన్ని ఎప్పటికీ సహించం అన్నారు.

ఈ నెల 12న నాగర్ కర్నూల్ కేంద్రంలో మహా ధర్నా చేపడుతున్నాం అన్నారు.

రాఘువాచారి మాట్లాడుతూ... ఎన్నో ఉద్యమాల వల్లే కల్వకుర్తి పథకం వచ్చిందని, అసంపూర్తిగానే ఉందన్నారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని పాలమూరు-రంగారెడ్డి పథకం పనులు చేపడుతున్నారని అన్నారు. పాలమూరులో పాలమూరు ప్రాజెక్ట్ నిర్మిస్తున్న మొదటి లిఫ్ట్ 240 మీటర్ల దగ్గర కృష్ణా నది ఉందని, 640 మీటర్ల పైకి ఎలా తీసుకెళ్తారో పాలకులు, ఇంజనీర్లు చెప్పాలని డిమాండ్ చేశారు. తంగిడి వద్ద కృష్ణ నది 370 మీటర్లు ఉంటుందని అన్నారు. 240 మీటర్ల నుంచి నీటిని తరలిస్తుండటం వల్ల ప్రాజెక్టు ఖర్చు పెరిగింది, అందుకే 5 లిఫ్టులు పెట్టారని అన్నారు. ప్రస్తుత డిజైన్ వల్ల రంగారెడ్డి, షాద్ నగర్ కు నీళ్లు రావడం కష్టం అన్నారు.

మలిదశ తెలంగాణ ఉద్యమం

నాగర్ కర్నూల్ నుంచి వచ్చిందన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు వస్తాయన్నారని, ఇప్పటికే నీళ్ల గురించి ఎదురుచూస్తుండటం దురదృష్టకరం అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సాధనకు జేఏసీ ఏర్పాటు చేశామన్నారు. శ్రీశైలం సొరంగం నుంచి నీళ్లను నల్గొండకు తరలించేలా డైవర్ట్ చేశారన్నారు. ఉల్పర గ్రామంలో దుందుభిని మళ్ళించి నల్గొండకు తరలించేలా చేస్తున్నారని అన్నారు. కృష్ణ నది నుంచి నల్గొండకు అదనంగా నీళ్లు తరలించే హక్కు లేదన్నారు. కృష్ణా నదిలో 290 టీఎంసీ నీళ్లు హక్కుగా గతంలో దీ=నా ప్రభుత్వం సంతకం చేసిందని అన్నారు. ఇందులో 90 టీఎంసీ నీళ్లు మైనర్ ఇరిగేషన్ కు కేటాయింపు ఉండగా 200 టీఎంసీ నీళ్లలో 170 టీఎంసీలు ఇప్పటికే వాడుకుంటున్నారని,

మూసి-డిండి తో నల్గొండలో 10 టీఎంసీ నీళ్లు నల్గొండలో పడుతున్న అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత పాలమూరు జిల్లాకు న్యాయం జరగ లేదు అన్నారు. కల్వకుర్తి ప్రాజెక్టులో ఎన్ని లిఫ్టులు ఉన్నాయో అందరికీ తెలుసు అన్నారు. అదే పూర్తి కానీ పాలమూరు ప్రాజెక్టులో ఎన్ని లిఫ్టులు కట్టారో పాలమూరు ప్రజలు గ్రహించాలని కోరారు. పాలమూరు జిల్లాకు నీళ్ల పంపిణీలో ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తుంది అన్నారు.

తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు శ్యామ్ మాట్లాడుతూ...

అధికారం మారుతున్న జిల్లాకు నీళ్ళు రావడం లేదన్నారు. ప్రభుత్వ భాగస్వామ్య పార్టీగా డిండికి తరలైంచొద్దు అని, 12న నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగే సామూహిక దీక్షకు ఉమ్మడి పాలమూరు ప్రజాప్రతినిధులు రావాలని కోరారు.

కో చైర్మన్ తిమ్మప్ప మాట్లాడుతూ...

విశాలమైన జిల్లా 300 కిలోమీటర్ల కృష్ణా నది ప్రవహిస్తున్న, 10శాతం భూమిని తడుపలేకపుతున్నాం అన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకం ద్వారా 90టీఎంసీ నీళ్లను పాటించి 15లక్షల ఎకరాలకు నీళ్ళు నల్గొండ నాయకులు కుట్ర చేసి డిండికి రోజు 2టీఎంసీ నీళ్లను తరలించుకుపోవడం దుర్మార్గం అన్నారు.ఇది పాలమూరు జిల్లాకు గొడ్డలి పెట్టు అన్నారు. ఇప్పటికీ కృష్ణాలో 90 టీఎంసీలకు గాను 40 టీఎంసీ నీళ్లను వాడుకోవడం లేదన్నారు. ఈ డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లావాసి అయిన సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని కోరారు

తాతాపై చర్యల దిశగా అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 8, (న్యూస్ పల్స్)తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభ వేళ అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చేపట్టిన నిరసన ప్రదర్శన ఉద్రిక్తతకు దారి తీసింది. నల్లచొక్కాల నిరసనలు, సెక్యూరిటీతో తోపులాటల నడుమ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వ్యవహరించిన తీరు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. అసెంబ్లీ గేటు వద్ద భద్రతా సిబ్బంది ఆంక్షలను నిరసించే క్రమంలో ఆయన ఏకంగా సభాపతి వ్యవస్థను , పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి మీడియా మైకుల ముందే అనుచిత, ఘోరమైన వ్యాఖ్యలు చేయడం సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందనే చర్చ మొదలైంది.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుంది, కానీ అత్యున్నతమైన స్పీకర్ పీఠాన్ని లక్ష్యంగా చేసుకుని గీత దాటి ప్రవర్తించడం రాజకీయంగా తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. అనుభవం ఉన్న ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రత్యక్ష ప్రసారాల్లోనే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా తాతా మధు కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వయంగా ఆయుధాన్ని అందించినట్లయింది. ప్రతిపక్షం దూకుడు ప్రదర్శించడంలో తప్పు లేకపోయినా, రాజ్యాంగబద్ధ పదవుల పట్ల ఉండాల్సిన కనీస గౌరవాన్ని విస్మరించడం వల్ల వచ్చిన అవకాశాన్ని అధికార పక్షం రాజకీయంగా వాడుకోవడానికి సిద్ధపడింది.ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. సభా గౌరవాన్ని, స్పీకర్ వ్యవస్థ ప్రాధాన్యతను దిగజార్చేలా మాట్లాడిన ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసర సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణను ఖరారు చేశారు. ఈ క్రమంలో సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇవ్వడం లేదా ప్రివిలేజ్ కమిటీకి ఈ వ్యవహారాన్ని బదిలీ చేసి మండలి నుంచి ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.ప్రతిపక్ష సభా బహిష్కరణలు, గేట్ల వద్ద ధర్నాల వ్యూహాన్ని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి తాతా మధు చేసిన వ్యాఖ్యలు బలమైన రాజకీయ అస్త్రంగా మారాయి. చట్టసభలను, స్పీకర్ పీఠాన్ని బీఆర్ఎస్ నేతలు ఏ స్థాయిలో అవమానిస్తున్నారో ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ కౌంటర్ నెరేటివ్‌ను సిద్ధం చేస్తోంది.

ప్రతిపక్షం పట్ల కక్షపూరితంగా,ద్వేషపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలకులు-ఎంపీ వద్దిరాజు

కాంగ్రెస్ పాలకులు ప్రధాన ప్రతిపక్షం పట్ల కక్షపూరితంగా,ద్వేషపూరితంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నిశితంగా విమర్శించారు.ప్రతి చిన్న విషయంలో సర్కార్ అతిగా స్పందిస్తూ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తూ అరెస్టులు చేసి వేధింపులకు పాల్పడుతున్నదన్నారు.ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డిలు అరెస్టు అయిన విషయం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర నారాయణ గూడ పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించి తన సంఘీభావం తెలిపారు.ఎమ్మెల్సీలను కింగ్ కోఠి ఆస్పత్రి,లక్డీకాపూల్ లోని మేజిస్ట్రేట్ నివాసం వద్దకు,అటునుంచి నాంపల్లి న్యాయస్థానానికి తీసుకెళ్లిన సందర్భాల్లో ఎంపీ రవిచంద్ర వారితో పాటు ఉన్నారు.ఈ సందర్భాల్లో ఎంపీ వద్దిరాజును మీడియా ప్రతినిధులు చుట్టుముట్టగా మాట్లాడుతూ ప్రభుత్వ దమననీతిని ఎండగట్టారు.ప్రజలకిచ్చిన 420 హామీలు,6 గ్యారంటీలు,13 డిక్లరేషన్ల అమలును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకుండా ''డైవర్షన్ పాలిటిక్స్''చేస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీ సమావేశాలలో బీఆర్ఎస్ లేవనెత్తే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకునేందుకే రేవంత్ రెడ్డి ఒక పథకం ప్రకారం దుందుడుకుగా వ్యవహరిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ పాలన కాదని,పోలీస్ రాజ్యం అని,వారిని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు.కౌన్సిల్ ఛైర్మన్, అసెంబ్లీ స్పీకర్ అనుమతి తీసుకోకుండానే తెల్లారుజామునే ఎమ్మెల్సీల ఇళ్లపైకి పోలీసులు వెళ్లి, దొంగలు,దోపీడీదారుల వెంటబడి అరెస్టు చేయడం అక్రమం,అన్యాయం, దుర్మార్గం అన్నారు.సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డిల పట్ల అనుచితంగా ప్రవర్తించిన మగ పోలీసులపై కూడా కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావుల ఇళ్ల వద్ద పోలీసులు మోహరించి ఉండడం తీవ్ర అభ్యంతరకరం అని ఎంపీ అన్నారు.ప్రధాన ప్రతిపక్షం పట్ల పాలకులు అవలంభిస్తున్న తీరును ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని, ఇకనుంచి ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.

కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

ముగ్గురు పెడ్లర్లు అరెస్టు

హైదరాబాద్,నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు.ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహణ



తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, ఎచీ+ూం పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫకృద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవో సంఘం కేంద్ర నంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎన్.ఎం. హుస్సేని ముజీబ్, కేంద్ర సంఘం సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, ఎచీ+ూం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాలిద్, శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ూా=ా జహంగీర్,-ూా=ా వహీద్, రామకృష్ణ, మహమ్మద్, ఎజీూజ సిటీ చైర్మన్ శ్రీకాంత్, ఎజీూజ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, ఎచీ+ూ సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, చందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. ఎన్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

ఎల్ఐసీ ఖమ్మం శాఖలో ఘనంగా 70వ బీమా వారోత్సవాలు

ఎల్ఐసీ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు.. విజేతలకు బహుమతుల ప్రదానం



ఖమ్మం: భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఖమ్మం శాఖలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన 70వ బీమా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులు, ఏజెంట్లు, అభివృద్ధి అధికారులు, వినియోగదారులను భాగస్వాములను చేస్తూ వలు కార్యక్రమాలను నిర్వహించారు.

సెప్టెంబర్ 1న జ్యోతి ప్రజ్వలనతో బీమా వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం సెప్టెంబర్ 2న ఏజెంట్ల దినోత్సవాన్ని, సెప్టెంబర్ 3న అభివృద్ధి అధికారుల దినోత్సవాన్ని నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు వివిధ ఉల్లాసభరితమైన కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుకల్లో ఆయా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.

వారోత్సవాల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 7న రాపర్తి నగర్‌లోని మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ సిబ్బంది సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఎల్ఐసీ ఖమ్మం శాఖ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బాలాజీ నాయక్ అధ్యక్షత వహించారు. ఖమ్మం జిల్లా సీనియర్ సలహాదారు తేజావత్ నరసింహారావు, బానోత్ శ్రీనివాసరావు, ఏడీఎం జె. హేమావతి, శరత్ చంద్ర, రోహన్ రెడ్డి, సుధీర్ కుమార్, మంగ, ఎన్. వనిత తదితరులు, వివిధ యూనియన్ ప్రతినిధులు, ఎల్ఐసీ సిబ్బంది, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎద్దుల బాలస్వామి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా మత్స్య సహకార సంఘం నాయకులు



నాగర్ కర్నూల్ జిల్లా : ప్రతినిధి తెలంగాణ పవర్ – సెప్టెంబర్ –8: నాగర్ కర్నూల్ జిల్లా మల్కాపురం గ్రామ సొసైటీ సభ్యుడు ఎద్దుల బాలస్వామి డ్రైవర్ కూలికి వెళ్లి కర్యట చేస్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడి అక్కడికక్కడే మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మల్కాపూర్ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గారు జిల్లా మత్స్య సహకార సంఘంని కి విషయం తెలియజేశారు అధ్యక్షులు వెంటనే స్పందించి సొసైటీ వివరాలను తెలుసుకొని మరణించిన సొసైటీ సభ్యుడు ఎన్ ఎఫ్ డి పి సర్టిఫికెట్ ఉండడం వల్ల ప్రమాదం జరిగింది కనుక ఐదు లక్షల 5’00 000 రూపాయలు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ డబ్బులు రావటానికి కృషి చేస్తామని తెలియజేస్తూ ఎద్దుల బాలస్వామి గారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ణ ఖీ జ ూా , డైరెక్టర్ తెప్ప బాబు, గ్రామ సర్పంచు, చెనమోని రాముడు సొసైటీ అధ్యక్షులు కొరపాల చెంద్రశేఖర్, ఖైరతాబాద్ జ ూా × లీడర్ మామిడి చెట్ల వెంకటస్వామి యాదయ్య, భాస్కర్, గోపాల్, పారశురాం, స్వామి, ఆంజనేయులు, శ్రీనివాసులు, ప్రభాకర్, మల్లేష్, మహేష్,

బావుసాయిపేట గ్రామం ఇందిరమ్మ కాలనిలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించిన సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా



వేములవాడ, సెప్టెంబర్ 8: గత 15 సంవత్సరాల నుండి ఇందిరమ్మ కాలనీలో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలుపగానే ఎన్పీడీసీఎల్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించినారు ఇట్టి ట్రాన్స్ఫార్మర్ను ఈరోజు సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా వార్డు మెంబర్లతో మరియు గ్రామ ప్రజలతో కలసి నూతన ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించినారు ఇట్టి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ఇందిరమ్మ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ బాషా గ్రామ అధ్యక్షులు చొక్కాల దేవయ్య నందు గౌడ్ ఊరడి రమేష్ యాదవ్ ముష్కం గంగాధర్ అరే రాజు విద్యుత్ శాఖ లైన్మెన్ కడారి సాయి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

దళిత స్పీకర్‌ను అవమానించడం సిగ్గుచేటు

– రాజు ఉస్తాద్, జాతీయ అధ్యక్షులు, జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం



అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ తాత మధు వైఖరిని ఖండిస్తూ హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలిండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం, మాల ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షులు రాజు ఉస్తాద్, జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. హరికృష్ణ. జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు.

దాసరి విశాల్. మాల ప్రజా ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ మంచాల లింగస్వామి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య పాల్గొని ప్రసంగించారు.

రాజు ఉస్తాద్ మాట్లాడుతూ “దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎమ్మెల్సీ తాతా మధు కుల దురహంకారంతో, అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటు. తక్షణమే ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాలు రద్దు చేయాలి. అసెంబ్లీలో స్పీకరుకు క్షమాపణ చెప్పాలని” డిమాండు చేశారు.

మాల ప్రజా ఫ్రంట్ చైర్మన్ డా. మంచాల లింగస్వామి మాట్లాడుతూ “అగ్రకుల దురాహకారంతో అసెంబ్లీ స్పీకర్‌ను అవమానపరిచిన తాతా మధు నీ తాట తీస్తాం. నిండు అసెంబ్లీ సాక్షిగా స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలి. లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి యావత్తు దళిత జాతికి క్షమాపణ చెప్పాలి. లేకుంటే తాతా మధు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య మాట్లాడుతూ “ఎమ్మెల్సీ తాతా మధు స్పీకరును దూషించి యావత్తు మాల జాతిని అవమానపరిచాడు. తక్షణమే క్షమాపణలు చెప్పాలి. ఆయన్ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని” అన్నారు.

ఈ కార్యక్రమంలో , జాతీయ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు ఆవుల సుధీర్, నేషనల్ అంబేద్కర్ సేన అధ్యక్షులు మన్నే శ్రీధర్, మాల ప్రజా ఫ్రంట్ గ్రేటర్ అధ్యక్షులు మేసే నాందేవ్, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు శంకర్, మాల వారియర్స్ అధ్యక్షులు జంగా శ్రీను, భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సర్వయ్య, జై భీమ్ మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుధమల్ల అంజలీ, మాల మహానాడు అధ్యక్షులు గోపోజు రమేష్, తాలూకా రాజేష్, పచ్చ శ్రీనివాసులు, భుజంగ రావు, మాల జేఏసీ నాయకులు బేర బాలకిషన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా - ఉచితంగా ఎగ్ కార్ట్‌ల పంపిణీ చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, సెప్టెంబర్ 8: నగరంలోని వీధి వ్యాపారులను ప్రోత్సహిస్తూ, వారికి మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఎగ్ కార్ట్‌ల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించి, ఎగ్ కార్ట్‌లను ఆవిష్కరించారు.

నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వీధి వ్యాపారుల్లో గుడ్లతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్న వారిని గుర్తించి, ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎగ్ కార్ట్‌లను అర్హులైన లబ్ధిదారులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎగ్‌తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఆధునిక ఎగ్ కార్ట్‌ల ద్వారా వీధి వ్యాపారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, వారి వ్యాపార కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మేయర్కొలగాని శ్రీనివాస్‌లి మాట్లాడుతూ, వీధి వ్యాపారులు నగర ఆర్థిక వ్యవస్థలో కీలక భాగమని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా వారికి అవసరమైన సహకారం అందిస్తూ, ఆర్థికంగా స్వయంపోషకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. వీధి వ్యాపారులకు మెరుగైన వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కమిషనర్, గౌరవ కార్పొరేటర్లు, మెప్మా టీఎంసీలు, సీఓలు, మెప్మా సిబ్బంది, ఎగ్ కార్ట్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇది భోజనం కాదు.. ఓ ఆధ్యాత్మిక అనుభూతి

– భాగ్యనగరంలో ‘బోధి భోజనాలయం’ ప్రారంభం



హైదరాబాద్, సెప్టెంబర్ 7, 2026: ఆహారం కేవలం ఆకలికి పరిమితం కాదు. దేహానికి పోషణ, మనస్సుకు ప్రశాంతత, ఆత్మకు ఆనందాన్ని అందిస్తుంది. ఆధునిక జీవనశైలిలో భోజనానికి ఒక అర్థం, ఒక అనుభూతిని తీసుకురావాలనే ప్రయత్నమే ఈ ‘బోధి భోజనాలయం’ భక్తి, సేవ, సంస్కృతుల కలయికతో భాగ్యనగరం వేదికపై ఇది అడుగుపెడుతోంది. భారతీయ సనాతన సంప్రదాయంలో ఆహారం, ఆతిథ్యం, సంస్కృతి, చైతన్యం, ఆధ్యాత్మికతకు ఉన్న బంధాన్ని ఆధునిక వాతావరణంలో ప్రతిబింబిస్తూ ‘బోధి భోజనాలయం – స్పిరిచువల్ డైనింగ్’ పేరుతో సరికొత్త అనుభూతిని అందించేందుకు గచ్చిబౌలిలో సిద్ధమైంది. ఈ వినూత్న వేదికను స్పిరిచువల్ డైనింగ్ – బోధి భోజనాలయం వ్యవస్థాపకుడు, సీఈఓ ఎం శ్రీనివాస్ చక్రవర్తి రూపొందించారు. దీనిని కేవలం ఒక రెస్టారెంట్‌గా మాత్రమే కాకుండా, ఆహారం, భోజనం వెనుక ఉన్న అంతరార్థాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించేలా చేసే ఒక విశిష్ట అనుభవంగా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా స్పిరిచువల్ డైనింగ్ – బోధి భోజనాలయం వ్యవస్థాపకుడు, సీఈఓ ఎం శ్రీనివాస్ చక్రవర్తి మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలోకి భోజనం పవిత్రతను తీసుకురావడానికి మేము చేసిన ఒక ప్రయత్నమే ‘బోధి’ అన్నారు. ప్రజలు ఆహారాన్ని కేవలం ఒక అంశంగా మాత్రమే కాకుండా.. సంపూర్ణ పోషణగా, ఒక పవిత్ర సమర్పణగా, తమతో తాము, ఇతరులతో, మన సనాతన భారతీయ వారసత్వంతో అనుసంధానమయ్యే ఒక చక్కని అవకాశంగా అనుభవించాలని ఆశిస్తున్నామన్నారు. భారతీయ జీవనశైలిలో స్పిరిచ్యువల్ డైనింగ్ అనేది ఎప్పటి నుంచో ఉందన్నారు. ఈ జనరేషన్ కు పరిచయం చేయాలన్న ఉద్దేశంతో గత మూడేళ్లుగా దీనిపై వర్క్ చేస్తున్నానని చెప్పారు. దీనిని గ్లోబల్గా తీసుకెళ్లాలన్న సంకల్పంతో ఉన్నానన్నారు. అరవై రోజులుగా ఈ వంటకాలపై ట్రయల్స్ వేశామన్నారు. రోజుకు అరవై డెబ్భై వంటకాలు తయారు చేసేవారమన్నారు. ఒకసారి వాడిన ఆయిల్ రెండో సారి వాడమన్నారు. దానిని బయట పడేస్తామన్నారు. కస్టమర్లు భోజనానికి ముందు గానీ భోజనానికి తర్వాత గానీ మా కిచెన్ను విజిట్ చేయవచ్చన్నారు. ఎంతో చిత్తశుద్ధితో ఈ పని చేస్తున్నామన్నారు. పోన్ పక్కన పెట్టి భోజనం చేసిన వారికి ఐదు శాతం డిస్కౌంట్ కలదన్నారు. బలవంతంగా పోన్ తీసుకోవడం ఉండదన్నారు. అన్ని వంటకాలు అత్యంత రుచికరంగా ఉంటాయన్నారు.

పవిత్రమైన భోజన సంప్రదాయానికి భగవాన్ శ్రీ రమణ మహర్షి బోధనల స్ఫూర్తితో బోధి భోజనాలయం తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఆహారాన్ని దైవంగా భావించడం, వంటను ఒక నైవేద్యంగా సమర్పించడం, భోజనాన్ని కృతజ్ఞత, ఏకాగ్రత, సేవ, కరుణలను వ్యక్తీకరించే అవకాశంగా మలచుకునే ప్రాచీన భారతీయ సంప్రదాయానికి ఇది పునరుజ్జీవం పోయనుంది. భోజనం కేవలం శరీరానికి పోషణ అందించడమే కాకుండా.. ఆత్మపరిశీలనకు, సంస్కృతితో అనుసంధానానికి, అంతర్గత చైతన్యానికి వేదికగా నిలవగలదనే విశ్వాసమే బోధి మూల తత్వం. ఈ కాన్సెప్ట్ సంప్రదాయ భారతీయ విలువలను, ఆతిథ్యాన్ని అత్యాధునిక ప్రొఫెషనల్ డైనింగ్ వాతావరణంతో మేళవిస్తుంది. ఆహారం, సేవ, ఆహ్లాదకరమైన వాతావరణం, మానవ సంబంధాలు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ఏకమయ్యేలా ఒక విశిష్టమైన అనుభవాన్ని అందించడమే దీని ముఖ్య ఉద్దేశం. భాగ్యనగరం నుంచి ప్రపంచానికి ?స్పిరిచువల్ డైనింగ్ విశిష్టతను పరిచయం చేయాలనే సంకల్పంతో భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వంలో వేళ్లూనుకున్న ఒక ప్రత్యేకమైన ఆతిథ్య విధానాన్ని నెలకొల్పడమే బోధి భోజనాలయం లక్ష్యం. ఆధునిక ఆతిథ్య రంగం, భారతీయ సనాతన విజ్ఞానం రెండూ పరస్పరం కలిసి అర్థవంతంగా సాగగలవని చాటిచెప్పడమే ఈ ఆలోచన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం. నిర్వహణ పరంగా ఆధునిక ప్రమాణాలను పాటిస్తూ.. మూలాల్లో మాత్రం భారతీయ విలువలతో గాఢమైన బంధాన్ని కొనసాగించే ఒక సరికొత్త అనుభవాన్ని ఇది కల్పిస్తుంది. ఉన్నతమైన లక్ష్యం, అద్భుతమైన అనుభవం, వృత్తిపరమైన నిర్వహణ క్రమశిక్షణలను మేళవిస్తూ బోధి భోజనాలయాన్ని ఒక ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఆతిథ్య బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే మా దీర్ఘకాలిక లక్ష్యం. ఈ వినూత్న ఆలోచన వెనుక ఉన్న దార్శనికతకు, ఒక నిర్దిష్టమైన లక్ష్యం, విశిష్ట అనుభవం, వృత్తిపరమైన క్రమశిక్షణను మేళవించడమే ‘బోధి’ అసలైన బలం. ఆధ్యాత్మికత, సంస్కృతి దీనికి ఉన్నత లక్ష్యాన్ని అందించగా, ఆహ్లాదకరమైన డైనింగ్ వాతావరణం గొప్ప అనుభూతిని ఇస్తుంది. అత్యున్నత నిర్వహణ ప్రమాణాలు దీని దీర్ఘకాలిక మనుగడకు బలమైన పునాదిగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో ఏషియన్ గ్రూప్ సీఈఓ సునీల్ నారంగ్, ముప్పా కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ ముప్పా వెంకయ్య చౌదరి, సినీ నటులు వర్ష బొమ్మ, పాయల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మీరు కొడంగల్లో ఎమ్మెల్యేగా రాజీనామా చేయండి.. నేను హుజూరాబాద్లో రిజైన్ చేస్తా

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆరెస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్



హైదరాబాద్,మీరు కొడంగల్లో ఎమ్మెల్యేగా రాజీనామా చేయండి.. నేను హుజూరాబాద్లో రిజైన్ చేస్తా నని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర కౌశిక్ రెడ్డి మాట్లాడారు.హుజూరాబాద్లో కాంగ్రెస్కు డిపాజిట్ వచ్చినా, కొడంగల్లో రేవంత్ గెలిచినా.. నేను ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్తా . అలా చేసే ధైర్యం లేకపోతే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలు నిర్వహించాలని ఛాలెంజ్ విసిరారు.20 ఏళ్లలో నా రాజకీయ జీవితంలో ఇలాంటి భాష ఎక్కడ వినలేదు అంటున్నారు రేవంత్ రెడ్డి. ఇన్నేళ్లలో రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష ఉపయోగించిన పదజాలం తెలంగాణ సమాజం మొత్తం చూసింది. బద్వే అని సంబోధించారు..అది దేనికోసం వాడతారో తెలుసా? అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన భాష అభ్యంతరకరం. సీఎం గా శాసన సభ్యులను అవమానించారు. అసెంబ్లీ లో మహిళా జర్నలిస్టులను కూడా ఇష్టానుసారంగా మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కత్తులతో నర్కుతాం అన్నారు.. ఎథిక్స్ కమిటీ అని నా మీద చర్యలు అని చెప్తున్నారు. కోట్లాది రూపాయలు ఎత్తుకు పోయి,మా బీ ఫాం మీద గెలిచినా వ్యక్తి మా మీద ఆరోపణలు చేస్తున్నారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, ఎంపీ అయినప్పుడు ఎథిక్స్ గుర్తు రాలేదా కడియం శ్రీహరి కి. ఇది సర్కార్ కాదు సర్కస్ అని పలు మార్లు రుజువైంది. ముఖ్యమంత్రి వాడిన భాష మేము ఎక్కడ వాడలేదు. అసెంబ్లీ కి రానివ్వకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. మహిళా ఎమ్మెల్యేలకు మగ పోలీసులు, మగ ఎమ్మెల్యేలకు మహిళా పోలీసులను పెట్టీ అడ్డుకున్నారు. మగ ఎమ్మెల్యేలకు మహిళా పోలీసులతో నెట్టి దాడి చేయించారు. మహిళా ఎమ్మెల్యేలను అసభ్యంగా ప్రవర్తించారు. మహిళా పోలీస్ అధికారి శిల్పవల్లి తీరు బాధాకరం. నువ్వు చదువుకున్న ఆఫీసర్వీ, ఇదేనా సంస్కారం. జుట్టు పట్టి లాగి, చీర లాగి అవమానకరంగా ప్రవర్తించారు. ఇది పద్ధతి కాదని అన్నారు.

అడ్డంగా బుక్కైన ఫోక్ సింగర్

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (న్యూస్ పల్స్)గత వారం పది రోజుల నుండి ఎక్కడ చూసినా మనకు కనిపిస్తూ , వినిపిస్తున్న పేర్లు మాధురి రాథోడ్ , ఈశ్వర్ సాయి. గత కొంత కాలం నుండి రిలేషన్ లో ఉంటున్న వీళ్లిద్దరు , ఒకే రూమ్ లో ఉన్నప్పుడు , ఈశ్వర్ సాయి సతీమణి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం, ఆ తర్వాత ఆమె వీడియోలు రికార్డు చేసి సోషల్ మీడియా లో అప్లోడ్ చేయడం తో అవి సంచలనంగా మారడం వంటివి జరిగాయి. అనంతరం ఈశ్వర్ సాయి , మాధురి రాథోడ్ లకు సంబంధించిన ఎన్నో ఆడియో రికార్డ్స్ సోషల్ మీడియా లో లీక్ అయ్యాయి. ఇదంతా పక్కన పెడితే రీసెంట్ గానే మాధురి రాథోడ్ , తీవ్రమైన మనస్తాపానికి గురై , నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఈశ్వర్ సాయి పై ఫిర్యాదు చేసింది.తనని పెళ్లి చేసుకుంటానని మోసం చేసి , శారీరకంగా వాడుకొని , ఇప్పుడు వదిలేశాడని , అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆమె కోరింది. పోలీసులు కేసు నమోదు చేసి , దర్యాప్తు చేయగా , ఈశ్వర్ సాయి పరారీ లో ఉన్నట్టు తెలిసింది. అయితే పోలీసులు అతని పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని , తన పరువు మొత్తాన్ని బజారుకి ఈడ్చారని ఆవేదన వ్యక్తం చేస్తూ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమె ఫ్యాన్ కి ఉరేసుకొని వేలాడుతుండడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు , వెంటనే తలుపులు బద్దలు కొట్టి , లోపలకు చొరబడి మాధురి ప్రాణాలను కాపాడారు. ఒకవేళ వాళ్ళు కాస్త ఆలస్యం చేసి ఉన్నా ఈరోజు మాధురి రాథోడ్ మన మధ్య ఉండేది కాదు. అయితే ఆత్మహత్యాయత్నం చేసుకునే ముందు మాధురి రాథోడ్ రాసిన చివరి లేఖ , ఇప్పుడు సోషల్ మీడియా లో సంచలనం గా మారింది.ఆ లేఖలో ఏముందంటే 'ముందుగా నా కుటుంబానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్తున్నాను. నాకు బ్రతకాలని లేదు. నాకే ఎందుకు ఇలా జరుగుతుందో అర్థం కావడం లేదు, నేను ఎవరికీ ఎలాంటి హాని తలపెట్టలేదు. నాకు భవిష్యత్తు లేదు , అంతా అయిపోయింది. ఇలాంటి సమయం లో కూడా నా కుటుంబ సభ్యులు నాకు ఎంతో అండగా నిలిచారు. నా అభిమానులు కూడా చాలా సపోర్ట్ గా నిలిచారు. అందుకు ధన్యవాదాలు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను , నేను చాలా పెద్ద తప్పు చేశాను, అందుకే దానికి శిక్ష గా చనిపోవాలని అనుకుంటున్నాను. ఇక నేను సమాజం లో ఎవరినీ ఫేస్ చెయ్యలేను, నా క్యారెక్టర్ పోయింది, ఇక బ్రతకాలని ఆశ చచ్చిపోయింది. నేను ఇక వెళ్ళిపోతున్నాను. నా చావుకు కారణం ఈశ్వర్ , శరణ్య , సంధ్య మరియు సోషల్ మీడియా ట్రోల్స్' అంటూ మాధురి రాథోడ్ ఆ లేఖలో చెప్పుకొచ్చింది.

913 ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 913 ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడించారు. జీరో వేకెన్సీ విధానంలో భాగంగా గత రెండేళ్లలో 1294 ఆశా పోస్టులను భర్తీ చేశామని, తాజాగా 673 గ్రామీణ, 64 గిరిజన, 176 పట్టణ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్గా 'డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ' ద్వారా ఈ నియామకాలు చేపడతామన్నారు. పదో తరగతి కనీస విద్యార్హత, 25 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న స్థానిక మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. నిబంధనల మేరకు ఈ నెల 30వ తేదీ నాటికి నియామకాల జాబితాను పంపించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించి నట్లు తెలిపారు. ఒక్కో ఆశా కార్యకర్తకు నెలకు రూ.10 వేల వేతనాన్ని ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు.

66 కిలోలకుపైగా బంగారం..

335 కిలోల వెండితో గణనాధుడు

ముంబై సెప్టెంబర్ 8, (న్యూస్ పల్స్) విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు.. భక్తుల కోరికలను తీర్చే గణనాథుడు.. గణేశోత్సవం వచ్చిందంటే దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక సందడి మొదలవుతుంది. ముఖ్యంగా ముంబైలో జరిగే గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. భక్తి, సంప్రదాయం, సేవ, వైభవం కలగలిసిన గణపతి ఉత్సవాలు ప్రతి ఏటా లక్షలాది మందిని ఆకర్షిస్తాయి. అలాంటి విశిష్ట గణపతి ఉత్సవాల్లో ముంబైలోని కింగ్స్ సర్కిల్లో ఉన్న జీఎస్ బీసేవా మండల్ మహాగణపతి ఉత్సవం ఒకటి. ఈ ఏడాది 72వ గణేశోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మండల్ సిద్ధమైంది. ఈసారి మహాగణపతికి ఏకంగా రూ.703.27 కోట్ల భారీ బీమా రక్షణ కల్పించారు. బంగారం, వెండి ఆభరణాలతో పాటు ఉత్సవాలకు సంబంధించిన విలువైన వస్తువులు, భక్తుల రాకపోకలు తదితర అంశాలకు ఈ బీమా రక్షణ కల్పిస్తోంది.మహాగణపతి విగ్రహానికి ఈ ఏడాది 66 కిలోలకుపైగా బంగారు ఆభరణాలు, 335 కిలోలకుపైగా వెండి ఆభరణాలు అలంకరించనున్నట్లు సమాచారం. వీటికి తోడు విలువైన రత్నాలు కూడా గణనాథుడి అలంకరణలో భాగం కానున్నాయి. ఈ ఆభరణాల్లో చాలా వరకు భక్తులు, సేవాదారులు సంవత్సరాలుగా స్వామివారికి సమర్పించినవే. భక్తుల విశ్వాసానికి ప్రతీకలుగా నిలిచిన ఈ ఆభరణాలు ప్రతి సంవత్సరం మహాగణపతి అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. బంగారం, వెండి ధరలు భారీగా పెరగడంతో ఈ ఆభరణాల విలువ కూడా గణనీయంగా పెరిగింది. దాంతో గత సంవత్సరాలతో పోలిస్తే ఈసారి బీమా విలువ కూడా భారీగా పెరిగింది.2024లో సుమారు రూ.400 కోట్ల బీమా ఉండగా, 2025లో అది రూ.474 కోట్లకు చేరింది. ఇప్పుడు 2026లో ఏకంగా రూ.703.27 కోట్లకు పెరగడం గణపతి ఉత్సవ వైభవాన్ని తెలియజేస్తోంది.ముంబైలో 1951లో ఊః సేవా మండల్ ఏర్పాటైంది. 1955లో గణేశోత్సవ వేడుకలను ప్రారంభించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా మహాగణపతి ఉత్సవాలను నిర్వహిస్తూ వస్తోంది. ఈ ఏడాది మహాగణపతి తొలి ప్రజా దర్శనాన్ని 'విరాట్ దర్శన్' పేరుతో సెప్టెంబర్ 12న రాత్రి 8 గంటలకు ప్రారంభించనున్నారు. ప్రధాన ఐదు రోజుల గణేశోత్సవం సెప్టెంబర్ 14 నుంచి సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులు గణనాథుడిని దర్శించుకునేందుకు తరలివచ్చే అవకాశం ఉంది.లక్షకు పైగా పూజలు.. ప్రతిరోజూ 40 వేల మందికి అన్నదానంసేవా మండల్ ఉత్సవం కేవలం బంగారు ఆభరణాలు, భారీ అలంకరణలతో మాత్రమే ప్రత్యేకం కాదు. భక్తి, సేవ, అన్నదానం ఈ ఉత్సవంలో ప్రధాన భాగాలు. ఈ ఐదు రోజులలో భక్తులు, సేవాదారుల ద్వారా లక్షకు పైగా పూజలు, సేవలు నిర్వహించబడతాయని మండల్ అంచనా వేస్తోంది. అదేవిధంగా ప్రతిరోజూ సుమారు 40 వేల మందికి ప్రసాద భోజనం అందించేందుకు అన్నదాన సేవను నిర్వహించనున్నారు. అంటే ఐదు రోజులలో కలిపి రెండు లక్షల మందికిపైగా భక్తులకు అన్నప్రసాదం అందే అవకాశం ఉంది. 'అన్నదానం మహాదానం' అనే భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ఇది ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది.ఈ ఏడాది ఉత్సవాల్లో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. మహాగణపతి విగ్రహాన్ని పూర్తిగా పర్యావరణహితంగా రూపొందించనున్నారు. అంతేకాకుండా పూజలు, సేవలు, విరాళాలకు సంబంధించి గతంలో ఉపయోగించే ముద్రిత రసీదులను నిలిపివేసి డిజిటల్ రసీదుల విధానాన్ని అమలు చేస్తున్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను కూడా గుర్తుచేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం.ముంబై ఊః సేవా మండల్ మహాగణపతి ఉత్సవం కేవలం ఒక భారీ ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల విశ్వాసం, తరతరాల సంప్రదాయం, దైవ సేవ, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ.. ఇవన్నీ కలిసిన ఒక ఆధ్యాత్మిక వేడుక. బంగారు, వెండి ఆభరణాలతో మహాగణపతి అలంకారం ఎంత వైభవంగా కనిపించినా.. భక్తులకు అన్నదానం చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలే ఈ ఉత్సవానికి మరింత ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తాయి.

నన్ను పర్సనల్ గా కలిస్తే... మార్కులిస్తా

జేఎన్టీయూ ప్రొఫెసర్ వాట్సప్ చాట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8, (న్యూస్ పల్స్)దేశంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్యూ)లో మరోసారి తీవ్ర స్థాయి లైంగిక వేధింపుల ఆరోపణలు వెలుగుచూశాయి. ఒక ప్రొఫెసర్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఆయనతో గడిపితే పరీక్షల్లో ఎక్కువ మార్కులు వేస్తానని ఆశచూపాడని ఆరోపిస్తూ.. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 11 మంది విద్యార్థినులు విశ్వవిద్యాలయ అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ)ని ఆశ్రయించారు. ఈ తీవ్రమైన ఆరోపణల ఆధారంగా ఐసీసీ విచారణను వేగవంతం చేసింది. ముఖ్యంగా ఫిర్యాదు చేసిన విద్యార్థినులే స్వయంగా తమ ఎదుట హాజరై.. వాంగ్మూలాలు ఇవ్వాలని సూచించిందిమే మొదటి వారంలో జరిగిన వైవా పరీక్షల అనంతరం విద్యార్థులు మాత్రమే ఉన్న ఒక వాట్సాప్ గ్రూప్లో వచ్చిన మెసేజ్లు ఈ దారుణాన్ని వెలుగులోకి తెచ్చాయి. ముఖ్యంగా వైవా సమయంలో సదరు ప్రొఫెసర్ నుంచి తనకు ఎదురైన చేదు అనుభవాన్ని ఒక విద్యార్థిని ఆ గ్రూప్లో పంచుకుంది. ఈ సమాచారాన్ని చూసిన మరికొందరు విద్యార్థినులు ధైర్యం తెచ్చుకుని.. తమకు కూడా అదే ప్రొఫెసర్ నుంచి అలాంటి అనుభవాలే ఎదురయ్యాయని బయటకు చెప్పారు. వైవా సమయంలో ప్రొఫెసర్ లైంగిక ధ్వని ఉన్న వ్యాఖ్యలు చేయడమే కాకుండా, తనతో గడిపితే అదనపు మార్కులు వేస్తానని ఆశ చూపినట్లు విద్యార్థినులు ఆరోపించారు.కేవలం వైవా పరీక్షల సమయంలోనే కాకుండా.. జేఎన్యూ క్యాంపస్లో తన అధికారిక నివాసంలో నిర్వహించే సమావేశాలకు విద్యార్థినులను ఆహ్వానించి, అక్కడ కూడా లైంగికంగా వేధించేవాడని బాధితురాళ్లు ఆరోపిస్తున్నారు. తరగతి గదుల్లో పాఠాలు చెప్పే సమయంలోనూ అసభ్యకరమైన, అనుచితమైన కామెంట్లు చేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెలలో ఫిర్యాదు నమోదు కాగానే విశ్వవిద్యాలయానికి దాదాపు 45 రోజుల పాటు సెమిస్టర్ సెలవులు వచ్చాయి. జూలైలో తిరిగి తరగతులు ప్రారంభమయ్యాక ఈ వ్యవహారం క్యాంపస్లో మళ్లీ తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ క్రమంలోనే సీనియర్ విద్యార్థినులు సహా మరికొందరు ముందుకు వచ్చి ఆ ప్రొఫెసర్పై మరిన్ని ఫిర్యాదులు చేశారు. అయితే ప్రస్తుతం ఇది అంతర్గత విచారణలో ఉన్నందున ఏ వ్యాఖ్య చేయలేమని ఐసీసీ తెలిపగా.. జేఎన్యూ యాజమాన్యం కూడా ఇప్పటి వరకు దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గతంలో కూడా జపాన్ రాయబార కార్యాలయ మహిళా అధికారితో అసభ్యకరంగా ప్రవర్తించిన స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ సీనియర్ ప్రొఫెసర్ స్వరణ్ సింగ్ను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఉద్యోగం నుంచి తొలగించిన ఉదంతాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

ఏఐఐబీ సహకారంతో స్కూళ్లకు మహర్దశ

నల్గొండ, సెప్టెంబర్ 8, (న్యూస్ పల్స్)తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త రూపు ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల (టీపీఎస్) ఏర్పాటును వేగవంతం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా టీపీఎస్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కొత్తగా 73 టీపీఎస్ల నిర్మాణానికి తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ పాఠశాలల నిర్మాణానికి మొత్తం రూ.699.89 కోట్లను ఖర్చు చేయనున్నారు. ఇందులో రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.209.96 కోట్లు కేటాయించగా.. మరో రూ.489.93 కోట్లను ఆసియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ రుణంగా సమకూర్చనుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి నిర్మాణ ప్రక్రియను వేగంగా చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపా యాల అభివృద్ధి సంస్థ ఎండీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నెలలోనే నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నట్లు టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి తెలిపారు.రాష్ట్రవ్యాప్తం గా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గత ఫిబ్రవరిలో నిర్ణయించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం, అచ్చంపేట నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, గజ్వేల్లో ఒక టీపీఎస్కు అనుమతులు లభించాయి. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆరుట్ల టీపీఎస్ ఇప్పటికే ప్రారంభమైంది. మిగిలిన పాఠశాలల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిపాదించిన 95 పాఠశాలల్లో 73కి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పటివరకు మంజూరైన టీపీఎస్ల సంఖ్య 78కు చేరింది. మిగిలిన పాఠశాలలపై కూడా త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు భిన్నంగా టీపీఎస్లు సెమి రెసిడెన్షియల్ విధానంలో పనిచేయనున్నాయి. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కూడా అవసరమైన మౌలిక వసతులతో టీపీఎస్లుగా తీర్చిదిద్దనున్నారు. సాధారణంగా కనీసం రెండు నుంచి మూడు ఎకరాల స్థలం ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి.. వాటి పరిధిలోని సమీపం లోని మరో రెండు, మూడు పాఠశాలలను విలీనం చేసే విధానాన్ని అనుసరించనున్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమీపంలోని జూనియర్ కళాశాలలను కూడా ఈ సముదాయాల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.టీపీఎస్లలో విద్యార్థులకు తరగతి గదులతో పాటు క్రీడా మైదానాలు, బాస్కెట్బాల్, వాలీబాల్ కోర్టులు, గ్రంథాలయాలు, కంప్యూటర్-సైన్స్ ల్యాబ్లు, ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రీప్రైమరీ నుంచి పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యను ఒకే క్యాంపస్లో అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పాఠశాలల విలీనం ద్వారా ఒక్కో టీపీఎస్లో విద్యార్థుల సంఖ్య కనీసం 1000 నుంచి 1500 వరకు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదవడం ద్వారా మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం, వనరులను సమర్థంగా వినియోగించడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందుతున్న నేపథ్యంలో.. టీపీఎస్లలో సాయంత్రం కూడా అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడమే టీపీఎస్ల ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పై లైంగిక దాడి

హైదరాబాద్ జేఎన్టీయూలో దారుణం

హైదరాబాద్ సెప్టెంబర్ 8, (న్యూస్ పల్స్)ప్రొఫెసర్ అంటే ఉద్యోగం కాదు.. అది ఒక పవిత్రమైన బాధ్యత. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే యువతకు పాఠాలు చెప్పి.. మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక వ్యక్తి.. ఇంతటి నీచమైన పనులకు పాల్పడటం క్షమించరాని నేరం. విద్యాబుద్ధులు నేర్పే ఆలయం లాంటి విశ్వవిద్యాలయంలో ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవడం.. యావత్ మానవత్వానికే సిగ్గుచేటు. హైదరాబాద్లోని ప్రముఖ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ లో జరిగిన ఒక ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.జేఎన్టీయూలో పనిచేసే ఒక ప్రొఫెసర్, అదే యూనివర్సిటీలో ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళపై దారుణానికి ఒడిగట్టాడు. వీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారమని నమ్మించి.. మొదట బాధితురాలిని

తన బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత అసలు రంగు బయటపెట్టాడు.ఆ ప్రొఫెసర్.. నిన్ను ఉద్యోగం నుంచి తీసేస్తాను అంటూ నిత్యం బెదిరింపులకు పాల్పడుతూ.. ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. భయంతో ఆమె ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేకపోయింది. పని ఉందనే సాకుతో బాధితురాలిని అర్ధరాత్రి వరకు తన ఛాంబర్లో ఉంచుకోవడం.. దీనివల్ల ఆమె భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం.. చివరకు ఆ ప్రొఫెసర్ ఆమె కాపురాన్ని కూడా కూల్చేయడం జరిగింది.ఒంటరిగా ఉంటున్న బాధితురాలి నిస్సహాయతను అవకాశంగా మలుచుకున్న ఆ కీచక ప్రొఫెసర్, శారీరకంగా.. మానసికంగా మరింతగా వేధించాడు. రోజురోజుకూ ప్రొఫెసర్ వేధింపులు పెరిగిపోవడంతో.. వాటిని తట్టుకోలేకపోయిన బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఆఖరికి ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించగా.. కేపీహెచ్బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.జీఎన్టీయూ లాంటి విద్యా సంస్థలో ఇలాంటి ఘటన జరగడంతో.. అక్కడ చదువుతున్న విద్యార్థులు.. పనిచేస్తున్న ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెసర్ వృత్తికి మచ్చ తెచ్చిన ఈ నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా ఉండాలంటే.. విద్యా సంస్థల్లో మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది

కమలంలో కనిపించని అగ్రెసివ్ అప్రోచ్

హైదరాబాద్, సెప్టెంబర్ 8, (న్యూస్ పల్స్) తెలంగాణ రాజకీయ రంగంలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సవాలును, అదే సమయంలో అపారమైన అవకాశాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు కావాల్సిన సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ అవకాశాలను ప్రత్యక్ష రాజకీయ ప్రయోజనాలుగా మలచుకోవడంలో బీజేపీ పూర్తి స్థాయిలో సఫలీకృతం కాలేకపోతోంది. 2024 లోక్సభ ఎన్నికల్లో ఎంపీ స్థానాలను గెలుచుకుని, 35 శాతం మేర ఓటు షేర్ను సాధించి తన ప్రాభవాన్ని చాటుకున్నప్పటికీ, ఆ ఊపును క్షేత్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికలు మరియు నియోజకవర్గ స్థాయిలో నిలబెట్టుకోవడంలో పార్టీ కొంత తడబడుతోంది.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో వ్యక్తమవుతున్న అతిపెద్ద లోపం బలమైన నిలకడైన నాయకత్వం . ఉత్తర తెలంగాణలో పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా ఓటర్లను ఆకర్షించగల, సర్వామోదయోగ్యమైన అగ్రనేత కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తరచూ మారుతున్న వ్యూహాలు, నాయకత్వ మార్పులు, అంతర్గత విబేధాలు క్యాడర్లో గందరగోళాన్ని నింపుతున్నాయి. ప్రజల సమస్యలపై నిలకడగా పోరాటం చేస్తూ, ప్రతీ నియోజకవర్గంలో పార్టీని నడిపించే ఒక పవర్ఫుల్ ఫేస్ లేకపోవడం పార్టీ విస్తరణకు ప్రధాన ప్రతిబంధకంగా మారిందిపాక్షికంగా బిఆర్ఎస్ వైఖరి పట్ల సానుభూతి, మెత్తటి వైఖరి అవలంబిస్తుందనే ప్రచారం కూడా బీజేపీకి రాజకీయంగా నష్టం చేకూరుస్తోంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై కోపంతో ఉన్న ఓటర్లు లేదా కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి చెందుతున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూడాలంటే.. బీజేపీ స్పష్టమైన ప్రతిపక్ష పాత్రను పోషించాల్సి ఉంటుంది. బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతున్న ప్రతిసారీ ఆ పార్టీ స్థానాన్ని ఆక్రమించడంలో వెనకబడితే, ఆ ఓటు బ్యాంక్ మొత్తం తిరిగి కాంగ్రెస్ వైపునకో లేదా స్వతంత్రుల వైపునకో మరలే ప్రమాదం ఉంది.భవిష్యత్తులో బీజేపీ అధికార పీఠానికి చేరువ కావాలంటే, బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కైవసం చేసుకోవడమే ఏకైక మార్గం. ఒకప్పుడు బిఆర్ఎస్కు అండగా నిలిచిన గ్రామీణ, వెనుకబడిన వర్గాలు, తటస్థ ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు పక్కా ప్రణాళిక అవసరం. బిఆర్ఎస్ నాయకత్వం రెస్ట్ మోడ్లో ఉందనే భావన ప్రజల్లో ఉన్నప్పుడు, ఆ ఖాళీని బీజేపీ తన నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా భర్తీ చేయాలి. కేవలం హిందూత్వ ఎజెండా లేదా పార్లమెంట్ ఎన్నికల నాటి ఇమేజ్పైనే ఆధారపడకుండా, స్థానిక సమస్యలపై పోరాటం చేయాల్సి ఉంటుంది. అయితే ఈ మార్గం అనుకున్నంత సులువు కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ తన సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయి యంత్రాంగంతో బలంగా నిలబడింది. బిఆర్ఎస్ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో కాంగ్రెస్ సైతం తన మార్క్ చూపుతోంది. ఈ త్రికోణ పోటీలో బీజేపీ తన ప్రత్యర్థి కేవలం కాంగ్రెస్ మాత్రమేనని చాటిచెబుతూ, బిఆర్ఎస్ మిగిల్చిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి సమగ్రమైన సంస్థాగత నిర్మాణం చేపడితే తప్ప అనుకున్న లక్ష్యం సాధ్యం కాదు.రాబోయే రెండేళ్ల సమయం తెలంగాణ బీజేపీకి అత్యంత కీలకమైనది. పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధి దాటి, గల్లీ స్థాయి వరకు కమిటీలను బలోపేతం చేసుకోవడం, ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతలను ఆకర్షించడం మరియు ఓటర్లలో నమ్మకాన్ని కలిగించేలా ఏకీకృత నాయకత్వాన్ని తీసుకురావడం తక్షణ అవసరం. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, సానుభూతి రాజకీయాలను పక్కనబెట్టి అగ్రెసివ్ అప్రోచ్తో ముందుకు వెళ్తేనే తెలంగాణలో కమలం వికసించే అవకాశాలు మెరుగవుతాయి

రేవంత్ రెడ్డి నువ్వు మా చరిత్ర మర్చిపోయినట్టున్నావ్ : పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



నేను ఇంద్రారెడ్డి కొడుకును.. ఆమె ఇంద్రారెడ్డి భార్య.. మా సిస్టమ్‌లో భయపెట్టుడే కానీ భయపడుడు ఉండదని బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. తన తల్లి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న అసెంబ్లీ వద్ద రేవంత్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు మా అమ్మను అవమానించే విధంగా ప్రవర్తించారు. అలా చేస్తే మేము భయపడతామని అనుకుంటున్నాడు. రేవంత్ రెడ్డి నువ్వు మా చరిత్ర మర్చిపోయినట్లు ఉన్నావు. నక్సలైట్ల ఉద్యమం నుండి మా నాన్న రాజకీయాల్లోకి వచ్చాడు.. పోలీసులు ఎన్‌కౌంటర్‌కు తీసుకెళ్తేనే భయపడలేదు, దీనికి భయపడతామా అంటూ హెచ్చరించారుఇంద్రారెడ్డి హోం మంత్రి పదవి తీసేసి, ఆయనను చంద్రబాబు అక్రమంగా జైల్లో వేస్తేనే భయపడలేదు. ఇంద్రారెడ్డి చనిపోయినప్పుడు, వెంట ఎవరూ లేనప్పుడే మా అమ్మ ఒంటరిగా రాజకీయాల్లోకి పోయింది.. అప్పుడే భయపడలేదు, ఇప్పుడు భయపడతామా..? నేనే కానీ, నా కార్యకర్తలే కానీ, ఇంద్రారెడ్డి అభిమానులే కానీ ఒక్క చుక్క కూడా భయపడం.. రెండింతల తిరిగి కొట్టాడుతామన్నారు. మహానేత వైఎస్సార్ చనిపోయినప్పుడు కాంగ్రెస్‌లో ఎవరుంటారు మాకు అన్నప్పుడు కూడా మా అమ్మ భయపడలేదు. మమ్మల్ని కాంగ్రెస్ పార్టీలో నుంచి వెళ్లగొట్టినప్పుడు భయపడలేదు. అన్యాయంగా కేసులు పెట్టినప్పుడు భయపడలేదు. ఇప్పుడు భయపడ్తమని మీకెవరు చెప్పారన్నారు.


మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి



మహారాష్ట్రలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటన మహారాష్ట్రలోని గోండా సిటీకి సమీపంలో, మహారాష్ట్ర-మధ్యప్రదేశ్ హైవేపై నగ్రా గ్రామం వద్ద మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో జరిగింది. మధ్యప్రదేశ్‌లోని కిర్నాపూర్, లాంజి తహసీల్ ప్రాంతాలకు చెందిన కొందరు కార్మికులు తమ కుటుంబాలతో కలిసి ఉదయం బొలెరో వాహనంలో తెలంగాణకు బయల్దేరారు. హైదారాబాద్‌లో వీరంతా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరి వాహనం నగ్రా గ్రామానికి చేరుకోగానే.. హైవేపై ఎదురుగా, వేగంగా వస్తున్న ట్రక్కు బొలెరో వాహనాన్ని ఢీకొంది. ట్రక్కు వేగం ఎక్కువగా ఉండటంతో ప్రమాద తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించారు. అందులో ముగ్గురు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు, అధికారులకు సమాచారం అందించారు. వారు వచ్చే లోగా గ్రామస్తులే సహాయక చర్యలు చేపట్టారు. తర్వాత అధికారులు, పోలీసులతో కలిసి క్షతగాత్రుల్ని బయటకు తీశారు. చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో బాధితులు నుజ్జునుజ్జయిన కారులోనే చిక్కుకున్నారు. వారిని బయటకు తీసేందుకు కార్‌ను కట్ చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహాల్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా ట్రక్కు నడిపిన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఢిల్లీ భవన ప్రమాదం.. విద్యార్థుల భద్రత కోసం సోనూసూద్ డిమాండ్

ఢిల్లీలోని సత్య నికేతన్‌లో జరిగిన ఐదు అంతస్తుల పీజీ భవనం కూలిన ఘటనపై ప్రముఖ నటుడు సోనూసూద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సొంతూళ్లను వదిలి ఇతర నగరాలకు చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు సురక్షితమైన, సరసమైన ధరల్లో వసతి గృహాలు అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో విద్యార్థుల సంఖ్యకు, అందుబాటులో ఉన్న హాస్టల్ సౌకర్యాలకు మధ్య చాలా పెద్ద వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ యూనివర్సిటీల్లో సుమారు 7 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, కేవలం 30 వేల మందికి మాత్రమే హాస్టల్ వసతి లభిస్తోందని, అంటే ప్రతి 31 మంది విద్యార్థులలో కేవలం ఒక్కరికి మాత్రమే హాస్టల్ దక్కుతోందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో ఐదుగురు ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థులతో సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ నివేదిక ప్రకారం.. ఈ భవనానికి ఎలాంటి అనుమతి లేదని, అక్రమంగా బేస్‌మెంట్‌తో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఐదో అంతస్తును కూడా నిర్మించినట్లు తేలింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల భద్రతను కాపాడటానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సోనూసూద్ కోరారు. విశ్వవిద్యాలయాల చుట్టూ ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించి సురక్షితమైన హాస్టళ్లను నిర్మించాలని, అలాగే క్యాంపస్‌లలో వసతిని పెంచుకోవడానికి వర్సిటీలకు అదనపు అనుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ చిన్న విధానపరమైన మార్పుతో విద్యార్థులకు భద్రత, తల్లిదండ్రులకు మనశ్శాంతి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులపై కొత్తగూడెంలో భారీ ప్రదర్శన

అంబేద్కర్ విగ్రహానికి వినతి

కాంగ్రెస్ కు రోజులు దగ్గర పడ్డాయి : రాకేష్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08 : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నాయకులు నల్ల చొక్కాలతో భారీ నిరసన ప్రదర్శన చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి సూపర్ బజార్ సెంటర్ వరకు నల్ల చొక్కాలతో భారీ నిరసన ర్యాలీ చేశారు. వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన.. డౌన్ డౌన్ సీఎం.. డౌన్ డౌన్ రేవంత్ రెడ్డి.. ఖబడ్దార్ రేవంత్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇది గౌరవమైన సభ కాదని కౌరవుల సభలా ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేసి దౌర్జన్యానికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కిందన్నారు.వందేళ్ల చరిత్రని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి వచ్చి నాలుగు ముక్కలు చేశాడని ఇప్పుడు బీఆర్ఎస్ వైపు జనం ఉండడంతో రేవంత్‌కు ఏం చేయాలో అర్థం కాక వెర్రి వేషాలు వేస్తున్నాడన్నారు. 14 ఏళ్ల పోరాటంతో సాధించిన తెలంగాణను తెచ్చుకున్న కేసీఆర్ పై సీఎం రేవంత్ తప్పుడు మాటలు మాట్లాడుతూ పిచ్చి వేషాలు వేస్తున్నాడని మండిపడ్డారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రేవంత్ రెడ్డి మాయ మరాఠీలా మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని, ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయాడన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ను నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని, దానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ ప్రదర్శనలో కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్లు సింధు తపస్వి, మధుచంద్, వీరమ్మ, సాగర్, గుణ చరిత. రాంబాబు. భీమా శ్రీధర్. అనుదీప్. కొట్టి వెంకటేశ్వర్లు. శ్రీరామ్మూర్తి, విశ్వనాదం. మంతపురి రాజు గౌడ్, బాధవత్ శాంతి, సోనా హుస్సేన్, నవతన్. జగన్, మదాసి పద్మ, బట్టు మంజుల, వేమూరి శివ, అంబుల వేణుగోపాల్, డీకొండ సునీత, శ్రీకాంత్ పాల్గొన్నారు



బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి దారుణం

మాజీ ఎమ్మెల్యే కొడితల సతీష్ కుమార్ తీవ్ర ఆగ్రహం

హుస్నాబాద్ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళా నాయకులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తుంటే వారిని పోలీసులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ముఖ్యంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా పోలీసులు దురుసుగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు.అసెంబ్లీ సాక్షిగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి ప్రవర్తన జరగడం తెలంగాణ సమాజం సిగ్గుపడే విషయం. మహిళలకు గౌరవం ఇస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒకవైపు మహిళా సాధికారత గురించి మాట్లాడుతూనే మరోవైపు మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులతో ఇలా వ్యవహరించడం ఏ విధమైన మహిళా గౌరవం? అని సతీష్ కుమార్ ప్రశ్నించారు.మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు ప్రతి మహిళా సమాజం స్పందించాలి:మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటన కేవలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన విషయం కాదని, ప్రజాస్వామ్యాన్ని, మహిళా గౌరవాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అంశమని సతీష్ కుమార్ అన్నారు.ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధులకే రక్షణ, గౌరవం లేకపోతే రాష్ట్రంలోని సామాన్య మహిళలకు ఈ ప్రభుత్వం ఏ విధంగా భరోసా కల్పిస్తుందని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే వారిని అడ్డుకోవడం ద్వారా మహిళల గొంతుకను కూడా అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ప్రజల్లోకి బీఆర్ఎస్ పోరుబాటకాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు చేపట్టామని సతీష్ కుమార్ తెలిపారు.నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు.హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన భారీ ధర్నా అనంతరం చేపట్టిన నిరసన ర్యాలీలో మహిళలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

కలియుగ దుశ్శాసనుడిలా రేవంత్ రెడ్డి-హరీష్ రావు

హైదరాబాద్,సబితా ఇంద్రారెడ్డి గొంతు పిసికి, సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి యావత్ మహిళా లోకాన్ని అవమానించారు. ఇది గౌరవ సభ కాదు 'కౌరవ సభ'.. రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడు. దాడికి గురైన మహిళా ఎమ్మెల్యేలపైనే రివర్సో కేసులు పెడతారా? ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా తయారైంది పోలీసుల తీరని మాజీ మంత్రి హరీ?ష్ రావు అరోపించారు.స్పీకర్ పట్ల మాకు పూర్తి గౌరవం ఉంది.. మా సభ్యుడు క్షమాపణ చెప్పినా కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఒకే తప్పుకు ఎన్ని శిక్షలు వేస్తారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. దళితులపై కాంగ్రెస్కు నిజంగా ప్రేమ ఉంటే.. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఏమైంది? అంబేద్కర్ విగ్రహానికి తాళాలు ఎందుకు వేశారని ప్రశ్నించారు.మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ కి ముందుగా ధన్యవాదాలు. మహిళా శాసనసభ్యుల మీద జరిగిన దాడిని పోలీసులు పరిశీలిస్తారని మంత్రి శ్రీధర్ బాబు గారు చెప్పడం విడ్డూరంగా ఉంది. శ్రీధర్ బాబు కి కూడా అక్కాచెల్లెళ్లు ఉన్నారు.. సొంత అక్కాచెల్లెళ్ల మీద ఇలాంటి దారుణమైన దాడి జరిగితే కేవలం పరిశీలిస్తాం అని సరిపెట్టుకుంటారా. ఆయన నుంచి కనీస సానుభూతి, విచారం ఆశించాం కానీ అది జరగలేదు. మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పై మగ పోలీసులు దాడి చేశారు, ఆమె గొంతు పిసికారు.. ఇదంతా వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మరో మాజీ మంత్రి, మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రి చీర లాగడంతో ఆమె కన్నీరు పెట్టుకున్న దృశ్యాలను మనమంతా చూశాం. ఇంత దారుణం జరిగినా ఇప్పటివరకు ఎలాంటి విచారణ జరగలేదు. సీపీకి, పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తే.. న్యాయం చేయాల్సింది పోయి, దాడికి గురైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి గారి మీదే రివర్సో కేసులు నమోదు చేశారు. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్లుగా తయారైంది పోలీసుల తీరు. ఇది కేవలం బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడి కాదు, రాష్ట్రంలోని యావత్ మహిళా లోకంపై జరిగిన దాడి. వాళ్లను తీవ్రంగా కించపరిచారు. ఇదెక్కడి పద్ధతి స్పీకర్ గారు. మీరే మమ్మల్ని కాపాడాలి, మీరే మా రెస్క్యూకి రావాలి. ఈ అసెంబ్లీ ఇప్పుడు గౌరవ సభ కాదు, కౌరవ సభగా మారిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలియుగ దుశ్శాసనుడిలా మారారు. ఆనాడు మహాభారతంలో కౌరవులకు పట్టిన గతే, ఈరోజు కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుంది. స్పీకర్ గారు, మీరంటే మాకు ఎంతో గౌరవం. వ్యక్తిగతంగా మీ పట్ల మాకు ఉన్న గౌరవాభిమానాలు ఎంతటివో మీ మనసుకు కూడా తెలుసు. నిన్న జరిగిన ఘటనలో మా సభ్యుడు తాతా మధు ఆ మాటలను స్పీకర్ ని ఉద్దేశించి అనలేదని స్పష్టం చేశారు. ఒకవేళ అలా భావించి ఉంటే ఆ పదాలను విత్డ్రా చేసుకుంటున్నానని, విచారం వ్యక్తం చేస్తున్నానని లిఖితపూర్వకంగా మీడియా ముఖంగా క్షమాపణలు కూడా చెప్పారు. మీరంటే మాకు ఎనలేని అభిమానం. మీరు నొచ్చుకుని ఉంటే పార్టీ తరఫున మేం కూడా విచారం వ్యక్తం చేస్తున్నాం. సభ్యుడు సారీ చెప్పినా, విచారం వ్యక్తం చేసినా.. కక్షపూరితంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఒక తప్పుకు ఎన్ని శిక్షలు వేస్తారో వేయండి, అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

హిందీ జాతీయ భాష.. శివ రాజ్‌కుమార్ వ్యాఖ్యపై సోషల్ మీడియాలో దుమారం..

కన్నడ స్టార్ హీరో శివ రాజ్‌కుమార్ హిందీ గురించిన చేసిన ఓ వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. తన తాజా చిత్రం 'ఒరిజినల్ మాన్‌స్టర్' కార్యక్రమంలో హిందీని జాతీయ భాషగా పేర్కొనడం వివాదానికి కారణమైంది. పలువురు నెటిజన్లు ఆయనపై విమర్శలు చేస్తున్నారు. మరికొందరు మాత్రం శివ రాజ్‌కుమార్ ఉద్దేశాన్ని సమర్థిస్తున్నారు ఆర్. చంద్రు దర్శకత్వంలో తెరకెక్కుతున్న'ఒరిజినల్ మాన్‌స్టర్' చిత్రం కన్నడ, హిందీ భాషల్లో రూపొందుతోంది. ఈ సినిమా ద్వారా శివ రాజ్‌కుమార్ హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. ఈ నేపథ్యంలో హిందీ డైలాగులు చెప్పడం గురించి ఆయనను ప్రశ్నించగా.. హిందీ తనకు రెండో భాష అని చెప్పారు. తాను హిందీ మాట్లాడగలనని, అది సులభమైన భాష అని పేర్కొన్నారు. ప్రేక్షకులను కలిపేందుకు ఉపయోగపడే 'జాతీయ భాష'గా హిందీని అభివర్ణించారు హిందీ గురించి శివరాజ్ కుమార్ చేసిన ఈ వ్యాఖ్యలే ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాయి శివ రాజ్‌కుమార్ వ్యాఖ్యలపై కొందరు నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హిందీని 'జాతీయ భాష'గా పేర్కొనడాన్ని ప్రశ్నించారు. ఆయన తండ్రి, దిగ్గజ నటుడు రాజ్‌కుమార్ ఇలాంటి వ్యాఖ్యలను అంగీకరించేవారు కాదంటూ ఓ నెటిజన్ కామెంట్ చేశారు. కొందరు మాత్రం శివరాజ్‌కుమార్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు.



రీల్స్‌కు బానిసగా మారి.. ఇంటర్‌నెట్ లేదని మహిళ ఆత్మహత్య..



రీల్స్ చూడ్డానికి బానిసైన ఓ మహిళ మొబైల్‌లో ఇంటర్‌నెట్ సరిగా రావటం లేదని తీవ్ర మనోవేదనకు గురైంది. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కోర్బా జిల్లా, కేరాకచ్చర్ గ్రామానికి చెందిన మంగ్లో బాయ్ సారథి అనే మహిళ రీల్స్ చూడ్డానికి బానిసైంది. ప్రతీరోజు గంటలు, గంటలు రీల్స్ చూస్తూ గడిపేది. శనివారం రీల్స్ చూస్తున్న సమయంలో ఇంటర్‌నెట్ సమస్య తలెత్తింది. రీల్స్ ఎక్కువ సేపు బఫర్ అవ్వసాగాయి.దీంతో అసహనానికి గురైన సారథి తన మొబైల్ ఫోన్‌ను విసిరి కొట్టింది. ఆ తర్వాత పురుగుల మందు తాగింది. సారథి కూతురు ఇది గమనించి కుటుంబసభ్యులకు చెప్పింది. వారు సారథిని కర్తాలా ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడినుంచి ఆమెను కోర్బా మెడికల్ కాలేజ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం సారథి కన్నుమూసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబానికి అందజేశారు.

టీచర్ల నియామకాలపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు.. అర్హతలేనివారికి నో ఎంట్రీ


ఢిల్లీ, సెప్టెంబర్ 8: దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విద్యావ్యవస్థలో నాణ్యతను కాపాడేందుకు అర్హత లేని వ్యక్తులను టీచర్లుగా నియమించకూడదని స్పష్టం చేసింది. ఖీఇ, ఔఇఇ, ఉఉఅ నిబంధనల ప్రకారం నిర్దేశించిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించింది. నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వారిని కొత్తగా నియమించడం మాత్రమే కాకుండా.. ఇప్పటికే సర్వీసులో ఉన్న వారిని కూడా కొనసాగించడానికి వీల్లేదని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఉపాధ్యాయుల నియామకాల్లో విద్యార్థుల ప్రయోజనాలు, బోధనా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది.ప్రభుత్వ సర్వీసుల్లోకి ఉపాధ్యాయులను విలీనం చేసే పేరుతో పారదర్శకమైన, పోటీతత్వ నియామక ప్రక్రియను పక్కన పెట్టడంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎలాంటి పారదర్శక నియామక ప్రక్రియ లేకుండా.. అర్హతలు లేని వ్యక్తులను ప్రభుత్వ సర్వీసుల్లోకి తీసుకోవడాన్ని అంగీకరించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఖీఇ, ఔఇఇ, ఉఉఅ నిబంధనలకు అనుగుణంగా అర్హతలు ఉన్నవారినే ఉపాధ్యాయులుగా నియమించాలని పేర్కొంది. అర్హత ప్రమాణాలను పాటించకుండా నియామకాలు చేపడితే విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కోర్టు అభిప్రాయపడింది. దీంతో టీచర్ల నియామకాల్లో ఇకపై నిబంధనలు, పారదర్శకత, మెరిట్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.



సింహపురిలో రియల్ జోరు


నెల్లూరు, సెప్టెంబర్ 8,నెల్లూరు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొత్త దారిలో వెళ్తోంది. నగర పరిధిలోని కీలకమైన మినీ బైపాస్ రోడ్డు, కృష్ణపట్నం పోర్ట్ కనెక్టివిటీ రహదారుల పొడవునా సెమీ-లగ్జరీ అపార్ట్‌మెంట్లు, ఆధునిక కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు భారీగా పుంజుకున్నాయి. జాతీయ రహదారి కి, పోర్ట్ రవాణా కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతాలు నివాస , వ్యాపార అవసరాలకు అనువుగా మారడంతో డెవలపర్లు సరికొత్త ప్రాజెక్టులతో ముందుకు వస్తున్నారు.కృష్ణపట్నం పోర్ట్ ఆధారిత లాజిస్టిక్స్, షిప్పింగ్ సంస్థలు, మైనింగ్ , మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ రంగాలు శరవేగంగా విస్తరిస్తుండటంతో నెల్లూరు నగరంలో ఆయా కంపెనీల అధికారులు, ఇంజనీర్ల నివాస అవసరాలు పెరిగాయి. దీనికి తోడు మెరుగైన అద్దె ఆదాయం వస్తుండటంతో విదేశాల్లో ఉండే నెల్లూరు జిల్లావాసులు తమ పెట్టుబడులను మినీ బైపాస్ పరిసరాల్లోని సెమీ-లగ్జరీ ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీలపై కేంద్రీకరిస్తున్నారు. సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావిస్తూ ముందస్తుగానే అపార్ట్‌మెంట్లను బుక్ చేసుకుంటున్నారు.మినీ బైపాస్ పరిసర ప్రాంతాలు నగరంలోని ప్రధాన ఆసుపత్రులు, విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్‌కు సమీపంలో ఉండటం కూడా కొనుగోలుదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో కేవలం ఇండిపెండెంట్ ఇళ్లకు ప్రాధాన్యత ఇచ్చిన స్థానికులు, ఇప్పుడు సెక్యూరిటీ, పవర్ బ్యాకప్, జిమ్, కార్ పార్కింగ్ వంటి వసతులు ఉండే గేటెడ్ కమ్యూనిటీల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల ఇక్కడ చదరపు అడుగు ధర రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకు పలుకుతోంది.పరిశ్రమల అభివృద్ధి, పోర్ట్ ఆధారిత వ్యాపారాల విస్తరణతో నెల్లూరు నగరం దక్షిణ కోస్తాలో కీలకమైన లాజిస్టిక్స్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. పొట్టి శ్రీరాములు నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ ఆమోదిత ప్రాజెక్టులకు డిమాండ్ నిరంతరం పెరుగుతుండటంతో, రాబోయే రోజుల్లో మినీ బైపాస్ మరియు పోర్ట్ రోడ్డు కారిడార్లలో ఆస్తుల విలువలు మరింత పెరిగే అవకాశం ఉందని రియల్టీ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

రెండేళ్ల పాలనకు రెఫరెండమేనా



విజయవాడ, సెప్టెంబర్ 8,ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు శరవేగంగా సాగుతుండటంతో, ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం సాధించిన రెండేళ్ల పాలనకు రెఫరెండం అవుతాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. సర్వే ఏజెన్సీలు ఇచ్చే ప్రైవేటు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ ఎన్ని వచ్చినా.. గ్రామ , నగర స్థాయిలో ఓటర్లు నేరుగా తమ ఓటు హక్కును వినియోగించుకునే ఈ ఎన్నికలే అసలైన ప్రజాభిప్రాయానికి నిలువెత్తు అద్దమని నమ్మడంలో సందేహం లేదు. అయితే, ఈ ఎన్నికలను బహిరంగంగా రెఫరెండం గా అంగీకరించేందుకు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా అధికార పక్షం ముందుకు వస్తుందా లేదా అనేది అసలైన ప్రశ్న.సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను తమ ప్రభుత్వ పాలనపై రెఫరెండం అని అధికారికంగా ప్రకటించడానికి ఇష్టపడవు. స్థానిక ఎన్నికల్లో కేవలం రాష్ట్రస్థాయి విధానాలు లేదా సంక్షేమ పథకాలే కాకుండా, స్థానిక అభ్యర్థి ఇమేజ్, కుల సమీకరణాలు, వ్యక్తిగత సంబంధాలు, ధనప్రవాహం వంటి అనేక హైపర్-లోకల్ అంశాలు ప్రభావం చూపుతాయి. ప్రభుత్వంపై ఎంత పాజిటివ్ వేవ్ ఉన్నప్పటికీ, స్థానికంగా ఎంపీటీసీ, సర్పంచ్ , కార్పొరేటర్ అభ్యర్థులపై ఉండే అసంతృప్తి వల్ల కూడా కొన్ని స్థానాలు చేజారే ప్రమాదం ఉంటుంది. అందుకే, అధికార కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ, దీనికి రెఫరెండం ముద్ర వేసి అనవసర రాజకీయ ప్రమాదాన్ని కొనితెచ్చుకోదు.మరోవైపు, ప్రైవేటు సర్వేల ను పక్కన పెడితే.. స్థానిక పోరులో వచ్చే ఫలితాలే అసలైన గ్రౌండ్ రియాలిటీని సూచిస్తాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన సంచలనాత్మక తీర్పు తర్వాత, కూటమి అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలు , అమరావతి అభివృద్ధి వంటి పరిణామాలు ప్రజల్లో ఎంతవరకు సానుకూలతను నింపాయో ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. గ్రామీణ ,పట్టణ ఓటర్లు కూటమి పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారా లేదా అనేది బ్యాలెట్ బాక్సుల ద్వారా నిరూపితమవుతుంది. ఇక ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఈ రెఫరెండం వాదనను ఒక రాజకీయ ఆయుధంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు, హామీల నెరవేర్పులో జరుగుతున్న జాప్యానికి ఈ ఎన్నికలే కొలమానం అని ప్రచారం చేయడం ద్వారా ఓటర్లను తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. అయితే, జగన్ పార్టీ నిజంగా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అధికార పార్టీకి కౌంటర్ ఇవ్వాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రతీ స్థానంలోనూ గట్టి పోటీని ఇచ్చి ఓటర్లలో నమ్మకాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పరంగా చూస్తే, ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకే పరిమితం కాకుండా, మిత్రపక్షాల మధ్య సమన్వయం ఎంతవరకు బలపడిందో తేల్చే వేదికగా మారనున్నాయి. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల స్థాయిలో టిక్కెట్ల కేటాయింపులో పార్టీల మధ్య ఘర్షణలు రాకుండా చూసుకోవడం కూటమి పెద్దలకు సవాలుగా మారనుంది.కూటమి నేతలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిపి భారీ విజయాన్ని సాధిస్తే, అది వైఎస్ఆర్‌సీపీ నైతిక ధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, కూటమి పాలనకు ప్రజల ఆమోదముద్ర పడినట్లే అవుతుంది. సాంకేతికంగా లేదా అధికారికంగా ఏ పార్టీ కూడా ఈ స్థానిక పోరును పాలనా రెఫరెండం అని ఒప్పుకోకపోయినా, రాజకీయ విశ్లేషకుల దృష్టిలో మరియు ప్రజల ఆలోచనల్లో ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వ పనితీరుకు వేసే గ్రేడింగ్ మార్కులే. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలకు స్పష్టమైన పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను, మూడ్‌ను నిర్దేశిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు

విజయసాయిరెడ్డి సస్పెన్స్



విజయవాడ, సెప్టెంబర్ 8 విజయసాయిరెడ్డి.. దసరా దాకా సస్పెన్స్ థ్రిల్లర్.. అప్పుడే రిలీజ్..చెప్పిన సమయానికి.. అనుకున్న వేదిక వద్దకు విజయసాయిరెడ్డి వచ్చారు. కొద్దిరోజులుగా ఆయన సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులకు తగ్గట్టుగానే.. సుదీర్ఘంగా మాట్లాడారు. వచ్చిన విలేకరులకు తాగడానికి అల్లం టీ.. స్నాక్స్.. మంచి భోజనం పెట్టారు. కానీ.. తన స్క్రిప్ట్ ప్రకారం సస్పెన్స్ థ్రిల్లర్ కొనసాగించారు.సుదీర్ఘంగా మాట్లాడిన విజయసాయిరెడ్డి పార్టీ గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు. కాకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇప్పటివరకు రెడ్లు.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే పరిపాలించారని చెప్పారు. అంతేకాదు, తాను ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీలో సింహభాగం స్థానాలు జన్ జెడ్ కు కేటాయిస్తామని చెప్పారు. అక్కడితోనే ఆగిపోలేదు.. దసరాకు తాను ఏర్పాటు చేయబోయే పార్టీ గురించి ప్రకటిస్తానని విజయసాయిరెడ్డి వెల్లడించారు. అంతేకాదు.. తాను ఏర్పాటు చేయబోయే పార్టీ అధికారంలోకి గనుక వస్తే.. తాను ముఖ్యమంత్రి పదవి తీసుకోనని.. మహారాష్ట్రలో శివసేన అధినేత బాల్ థాక్రే మాదిరిగా పాత్ర పోషిస్తానని చెప్పుకొచ్చారు.విజయసాయిరెడ్డి జగన్ నుంచి దూరం జరిగిన తర్వాత ప్రజాస్వామ్య యుతంగా మాట్లాడుతున్నారు. గడిచిన ఏడాదికాలంగా ఆయన పరిశోధన చేశారట. కాపు కులం నుంచి రెడ్లు ఏ విధంగా వేరుపడ్డారు.. దానికి దారి తీసిన పరిస్థితుల గురించి ఒక పుస్తకాన్ని రాశారట. ఏపీ రాష్ట్రాన్ని ఇప్పటివరకు రెడ్లు.. కమ్మ సామాజిక వర్గాలకు చెందిన వారు మాత్రమే పరిపాలించారని.. మిగతా సామాజిక వర్గాలు ఎందుకు పరిపాలించకూడదని ప్రశ్నించడం విజయసాయిరెడ్డి.. కేవలం రెడ్ల గురించి మాత్రమే పరిశోధన చేయడమేంటి.. పుస్తకం రాయడం ఏంటి.. పైగా పార్టీని ఏర్పాటు చేయబోతున్న ఈ సమయంలో దాని ప్రస్తావన ఎందుకుఆంధ్ర రాష్ట్రానికి దాదాపు 1500 టీఎంసీల నీళ్లు అవసరమని.. ప్రస్తుతం 1100 టిఎంసిల నీళ్లు మాత్రమే ఉన్నాయని విజయసాయిరెడ్డి చెప్పారు. ఆయన ఆవేదనలో అర్థం ఉంది. కానీ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెంబర్ 2 స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి ఏం చేశారు.. అప్పట్లో పార్టీని సజ్జల రామకృష్ణారెడ్డి హైజాక్ చేయలేదు కదా. అప్పుడు విజయసాయిరెడ్డి ఎంత చెబితే జగన్ కు అంత కదా.. అప్పుడు విజయసాయి రెడ్డి ఏం చేశారు.. ఇప్పుడు ప్రాధాన్యం తగ్గింది.. అందువల్లే ఏపీ ప్రయోజనాలు విజయ సాయి రెడ్డికి గుర్తుకు వచ్చాయి. దసరా దాకా పార్టీ ఏర్పాటును విజయసాయిరెడ్డి సస్పెన్స్ లో పెట్టారు.. కానీ ఇప్పటికీ ఏపీలో పరిస్థితి టిడిపి కూటమి వర్సెస్ వైఎస్ఆర్సిపి అన్నట్టుగానే ఉంది. అప్పట్లో షర్మిల పార్టీ పెట్టినప్పటికీ పెద్దగా సత్తా చూపించిన దాఖలాలు లేవు. విజయసాయిరెడ్డి చెప్పినట్టుగా వచ్చే ఎన్నికల్లో రాజకీయ శూన్యత.. రాజకీయ అనివార్యత ఏపీ రాష్ట్ర రాజకీయాలలో కనిపిస్తుంది అంటే.. నమ్మశక్యంగా లేదు.

ఫించన్ల పండుగకు బృహత్తర అడుగు

ఒంగోలు సెప్టెంబర్ 8,ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి మరో బృహత్తర అడుగు వేసింది. ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దేశంలోనే అత్యధికంగా 62 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే సామాజిక భద్రత పింఛన్లు అందిస్తూ పేదల పండుగ ను నిర్వహిస్తున్న ప్రభుత్వం, తాజాగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని విస్తరించాలని నిర్ణయించింది. సాంకేతిక , ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు పింఛను అందుకోలేకపోయిన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు , ఇతర వృత్తుల వారికోసం సెప్టెంబర్ 7 నుంచి 16వ తేదీ వరకు కొత్త దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కేంద్రాల్లో అందుబాటులో ఉండే నిర్దేశిత ఫారాల ద్వారా అర్హులందరూ తమ పత్రాలను సమర్పించవచ్చని అధికార యంత్రాంగం వెల్లడించింది.అర్హుల ఎంపికలో ఎలాంటి జాప్యానికి, అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం అత్యంత పారదర్శకమైన, స్పష్టమైన సమయ పట్టికను ఖరారు చేసింది. సెప్టెంబర్ 7?16 మధ్య ఈ-కేవైసీ, ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక, సెప్టెంబర్ 17?21 వరకు సాధారణ అర్హత పరిశీలన చేపడతారు. అనంతరం సెప్టెంబర్ 22?24 తేదీలలో భౌతిక , శాఖాపరమైన క్షేత్రస్థాయి ధృవీకరణ పూర్తి చేసి, సెప్టెంబర్ 25?26 తేదీల్లో సెర్ప్ ద్వారా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియ ముగిశాక అర్హులైన అందరికీ దశలవారీగా కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. వివిధ కేటగిరీలకు అవసరమైన ఆధార్, రైస్ కార్డ్, సదరమ్ , ఆయా సంబంధిత శాఖల ధృవపత్రాలను జతచేసి అక్నాలెడ్జ్‌మెంట్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం ప్రతి నెలా రూ.2,694 కోట్ల వ్యయంతో జనాభాలో 12.88 శాతం మందికి నెలకు రూ.4,000 నుంచి గరిష్టంగా రూ.15,000 వరకు భరోసా అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 సెప్టెంబర్ 1 వరకు కేవలం పింఛన్ల కోసమే ఏకంగా రూ.73,508 కోట్లు ఖర్చు చేయడం, సంక్షేమం పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. వృద్ధులు, దివ్యాంగులతో పాటు చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు సహా దాదాపు 28 రకాల ప్రత్యేక కేటగిరీలకు పింఛన్లు ఇస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నారు.గతంలో పింఛను పొందాలంటే సచివాలయాల చుట్టూ తిరగాల్సి రావడం, ఊహాజనిత కారణాలతో కోతలు విధించడం వంటి పరిణామాలు ఉండేవి. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రమాణంగా ముందుకు సాగుతోంది. కొత్త దరఖాస్తుల స్వీకరణ ద్వారా క్షేత్రస్థాయిలో అసలైన నిరుపేదలకు, బాధితులకు 100 శాతం సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది.కొత్త ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి ఏపీ సర్కార్ శుభవార్త చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఫించన్లు అందించేందు సిద్ధమైంది. ఈమేరకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. నేటి నుంచి వారం రోజుల పాటు గ్రామ వార్డు, సచివాలయాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను తీసుకోనుంది. మీ ఈ ఫించన్ ఎవరికి వస్తుంది. దీనికి అర్హులు ఎవరి, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. నేటి నుంచి వారం రోజుల పాటు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వంలో జారీ చేసిన జీవో 174 ప్రకారమే లబ్ధిదారుల అర్హతను గుర్తించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. లబ్ధిదారుల నుంచి వచ్చిన దరఖాస్తున్నలు పూర్తిగా పరిశీలించి అర్హులైన వారికి కేటగిరీల వారీగా ఫించన్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. ఈ దరఖాస్తు ప్రక్రియను నేటి నుంచి స్టార్ట్ చేసి 20 రోజుల్లో పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత అర్హులైన వారికి వచ్చే నెల ఒకటి నుంచి ఫించన్లు అందించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ దరఖాస్తు ప్రక్రియ కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే ఔఊచి వెబ్‌సైట్, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు తమ దరఖాస్తు పత్రాన్ని సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శికి ఇవ్వాలి.. అతను మీ అప్లికేషన్‌లో అన్‌లైన్‌లో ఎంట్రీ చేసి తర్వాత మీరు మళ్లీ ఓ రసీదు ఇస్తారు. తర్వాత మీ అప్లికేషన్లోని వివరాలను ఈకేవైసీ డేటాతో మ్యాచ్ అయితే మీ అప్లికేషన్ తర్వాత దశకు వెళ్తోంది. అలేదంటే మీ దరఖాస్తున్న ఉన్న సమస్యను తెలియజేసి సరైన డాక్యుమెంట్స్‌ను మళ్లీ సబ్‌మిట్ చేయాలని చెప్తారు.

మీరు ఫించన్‌ను అప్ల చేయాలంటే కావాల్సిన పత్రాలు

ఆధార్, రేషన్ కార్డు, ఇన్‌కమ్ సర్టిఫికెట్

వితంతు ఫించన్ కోసమైతే.. లబ్ధిదారు భర్త డెత్ సర్టిఫికెట్, భర్త ఆధార్ కార్డు ఉండాలి

ఒంటరి మహిళ పింఛను కోసమైతే పెళ్లైన వారికి కోర్టు జారీ చేసి విడాకుల పత్రం ఉండాలి,

పెళ్లికాని వారికి మ్యారేజ్ అవ్వసట్టు ఓఖీూ జారీ చేసిన ధ్రువీకరణ పత్రం కావాలి.

దివ్యాంగుల పింఛను కోసం అయితే.. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న సదరమ్ సర్టిఫికెట్ కావాలి.

హిజ్రాల పింఛన్ కోసం జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం అవసరం

లారీ లోమంటలు ..డ్రైవర్, క్లీనర్ సజీవ దహనం

కడప,కడప జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాయచోటి ఘాట్ లో సిమెంట్ లారీ బోల్తా పడడంతో మంటలు చెలరేగాయి. ఘటనలో డ్రైవర్, క్లీనర్ సజీవ దహనం అయ్యారు. సిమెంట్ లారీ రాయచోటి నుంచి కడపకు వస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. కడప, అన్నమయ్య జిల్లా బార్డర్ లో ఎడమవైపు మలుపు తిరగకుండా నేరుగా అడవిలోకి లారీ దూసుకెళ్లింది. అగ్ని ప్రమాదం ఎక్కువ కావడంతో అడవికి నిప్పు సెగలు అంటుకున్నాయి. అటవీ ప్రాంతంలో అగ్నిజ్వాలాలు ఎగిసిపడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసారు.

ప్రతిరోజూ రాత్రి 9 గంటలకు కరెంట్ కట్

- చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అవస్థలు
- ప్రజా ప్రతినిధుల మౌనం

దేవీపట్నం , దేవీపట్నం మండలంలో గత కొంత కాలంగా విద్యుత్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ప్రతిరోజూ రాత్రి సరిగ్గా 9 గంటల సమయంలో కరెంట్ పోతోంది. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో కరెంటు పోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చీకటిలో పసిపిల్లలు భయంతో ఏడుస్తుండగా, వృద్ధులు ఉక్కపోతతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల చదువులకు కూడా ఆటంకం కలుగుతోంది. ఈ సమస్య గత కొంత కాలంగా కొనసాగుతున్నా, విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రజల కోసం పని చేయాల్సిన ప్రజా ప్రతినిధులు కూడా ఈ సమస్యను పరిష్కరించకుండా మౌనం పాటించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ వరకు పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలపై సమగ్ర చర్చ
ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం

విజయవాడ,విజయవాడ డివి మేనర్ హోటల్ వేదికగా టీడీపీ జిల్లా పార్టీ ఎన్నికల సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పార్లమెంటరీ పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ మక్కెన మల్లికార్జునరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ బుద్దా వెంకన్నతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశంలో పాల్గొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలు, కూటమి అభ్యర్థుల విజయానికి అవసరమైన కార్యాచరణపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ఎన్నికల ప్రక్రియను పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని నిర్ణయించారు.

తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు

9 మంది నిందితుల అరెస్టే ? 1.3 కేజీల గంజాయి స్వాధీనం

గుంటూరు ,తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి పాల్పడుతున్న 9 మంది నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.తెనాలి డిప్యూటీ తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు.మొదటి దశ అరెస్ట్ ? నందివెలుగు జంక్షన్‌సోమవారం సాయంత్రం 6.0 గంటలకు, తెనాలి మండలంలోని నందివెలుగు జంక్షన్ వద్ద బ్రిడ్జి కింద గంజాయి విక్రయాలు, సేవనం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ??ఈ సమాచారంతో తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ూఐ. నాయబ్ రసూల్, ఎస్.ఐ ఐ. ఆనంద్, తెనాలి డిప్యూటీ తహశీల్దార్ వీర్వోలు ఓఖీూ ప్రసాద్, ఎఖీూలు గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ సమక్షంలో పోలీసులు దాడి నిర్వహించారు. దాడిలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న ం1 నుంచి ం5, ం8, ం9 వరకు మొత్తం 7 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు

స్పోర్ట్స్ స్కాన్

15 ఏళ్లకే రివ్యూల్లో అదుర్స్.. డీఆర్ఎస్ స్పెషలిస్ట్‌గా వైభవ్ సూర్యవంశీ!




వయసు 15 ఏళ్లే.. కానీ మైదానంలో నిర్ణయాలు తీసుకోవడంలో ఏ మాత్రం తడబడటం లేదు. ముఖ్యంగా డీఆర్ఎస్ విషయంలో తనదైన ముద్ర వేస్తున్నాడు భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. దులీప్ ట్రోఫీలో ఇప్పటికే మూడు విజయవంతమైన రివ్యూల్లో అతడు కీలక పాత్ర పోషించాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైభవ్ డీఆర్ఎస్ స్పెషలిస్ట్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.సౌత్ జోన్‌తో జరుగుతున్న ఫైనల్లో ఈస్ట్ జోన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 708 పరుగులు చేసింది. భారీ లక్ష్యం ముందు సౌత్ జోన్ బ్యాటర్లు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఈ క్రమంలో సౌత్ జోన్ ఓపెనర్ రికీ భుయ్ వికెట్ విషయంలో వైభవ్ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముకేశ్ కుమార్ వేసిన ఆరో ఓవర్‌లో బంతి భుయ్ బ్యాట్ అంచును తాకినట్లు వికెట్ కీపర్ కుమార్ కుషాగ్రా, వైభవ్‌కు అనిపించింది. అంపైర్ మాత్రం ఔట్ ఇవ్వలేదు. దీంతో వైభవ్ పదే పదే ఇషాన్ కిషన్‌ను రివ్యూ తీసుకోవాలని కోరాడు. స్టంప్ మైక్‌లో యువ ఆటగాడి మాటలు కూడా స్పష్టంగా వినిపించాయి. 'రివ్యూ లేలో భాయ్(రివ్యూ తీసుకో)' అంటూ కిషన్‌ను రివ్యూకు వెళ్లేలా చేశాడు. అల్ట్రా ఎడ్జ్‌లో స్పష్టమైన స్పైక్ కనిపించడంతో బంతి బ్యాట్‌ను తాకినట్లు నిర్ధారణ అయింది. దీంతో భుయ్ పెవిలియన్ చేరాడు.ఇషాన్ కిషన్ మైదానం వీడటంతో ఈస్ట్ జోన్‌కు వైభవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. షమి బౌలింగ్‌లోనూ వైభవ్ డీఆర్ఎస్ నైపుణ్యాన్ని చూపించాడు. షమి వేసిన బంతి స్మరన్ బ్యాట్ అంచున తగిలింది. వికెట్ కీపర్ కుషాగ్రా క్యాచ్ కోసం అప్పీల్ చేశాడు. వికెట్ కీపర్‌కు బంతి బ్యాట్‌ను తాకిందన్న నమ్మకం ఉండటంతో వైభవ్ కూడా రివ్యూకు అంగీకరించాడు. ఈసారి కూడా అల్ట్రాఎడ్జ్ వైభవ్‌కు అనుకూలంగా వచ్చింది. స్పష్టమైన స్పైక్ కనిపించడంతో స్మరన్ రవిచంద్రన్ 23 పరుగుల వద్ద ఔటయ్యాడు.సెమిఫైనల్‌లో సెంట్రల్ జోన్‌తో మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ కెప్టెన్ ఇషాన్ కిషన్ గాయం కారణంగా మైదానం వీడటంతో వైభవ్ కెప్టెన్సీ చేశాడు. అక్కడ కూడా డీఆర్ఎస్‌లో వైభవ్ తన ప్రతిభ చూపించాడు. ఆ మ్యాచ్‌లో ఆర్యన్ జుయాల్ క్యాచ్ విషయంలో తీసుకున్న రివ్యూ కూడా విజయవంతమైంది. సెమిఫైనల్, ఫైనల్ కలిపి వైభవ్ సూచించిన మూడు డీఆర్ఎస్ రివ్యూలు విజయవంతం అవ్వడం విశేషం.

పీసీబీ నాకు ఇంకా వేల డాలర్ల బకాయి చెల్లించాలి: పాక్ మాజీ కోచ్ గిలెస్పీ

పాకిస్థాన్ క్రికెట్‌లో సంక్షోభం ముదురుతున్న వేళ ఓ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పాక్ మాజీ కోచ్, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జేసన్ గిలెస్పీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై సంచలన ఆరోపణలు చేశాడు. బోర్డు తనకు ఇంకా వేల డాలర్ల బకాయి చెల్లించాల్సి ఉందని సంచలన వ్యాఖ్యలు చేశాడు. పీసీబీలో తనకు సరైన గౌరవం దక్కలేదని, బాధ్యతలను క్రమంగా తగ్గిస్తూ చివరకు జట్టులో తన పాత్రే లేకుండా చేశారని వాపోయాడు. చీఫ్ సెలెక్టర్ ఆఖిబ్ జావెద్‌తో ఉన్న వివాదం గురించి కూడా గిలెస్పీ బహిర్గతం చేశాడు.'ఆఖిబ్ జావెద్ నియామకం పాకిస్థాన్ క్రికెట్ పరిస్థితిని పూర్తిగా మార్చేసింది. ఆయన వచ్చి అన్నింటినీ తన ఆధీనంలోకి తీసుకున్నాడు. ప్రతి విషయంలో ఆయనే నిర్ణయం తీసుకుంటున్నట్టుగా నాకు అనిపించింది. మొదట టెస్ట్ జట్టును చూసుకోవడం, ఆటగాళ్లు, సిబ్బందిని నిర్వహించడం, సెలెక్షన్‌లో భాగస్వామ్యం కావడం నా బాధ్యతల్లో ఉండేవి. చివరకు ఏ విషయంలోనూ నాకు పాత్ర లేకుండా పోయింది. ఇవన్నీ నన్ను పూర్తిగా కుంగదీశాయి. కోచింగ్‌పైనే ఆసక్తి తగ్గిపోయింది. మానసికంగా ప్రభావితమయ్యాను. నన్ను నేను అనుమానించుకునే పరిస్థితి వచ్చింది. అసలు ఇక ఈ క్రీడలో కొనసాగాలా? వద్దా? అని ఆలోచించే స్థితికి వెళ్లాను' అని వెల్లడించాడు.'పీసీబీ నాకు ఇంకా వేల డాలర్లు బకాయి ఉంది. నేను నోరు మూసుకుని అన్నింటికీ అంగీకరించి జీతం తీసుకుంటూ ఉండేవాడిని. కానీ అది నా స్వభావం కాదు. మరో రెండు నెలల్లో నన్ను ఎలాగైనా తొలగిస్తారని నాకు అప్పుడే అనిపించింది. తెర వెనుక ఆఖిబ్ నా గురించి ప్రతికూలంగా మాట్లాడుతున్నాడని పాకిస్థాన్ క్రికెట్‌లోని కొందరు నాకు చెప్పారు. ఆయన అలా వ్యవహరించడం నాకు తెలుసు. ఆఖిబ్ సహా పీసీబీలో అధికారులు నన్ను అవమానించారు, నా పాత్రను బలహీనపరిచారు. దీనికి నేను నేరుగా ఆఖిబ్ జావెద్‌నే బాధ్యుడిగా చెబుతున్నాను. మా తొలి సమావేశంలోనే ఆయన తనే బాస్ అన్నట్టుగా వ్యవహరించాడు. ఏం చేయాలో ఆయనే చెబుతుండేవాడు. మొదట నేను విని సరే అన్నాను. కానీ ఇది పదేపదే జరుగుతూ వచ్చింది. కొన్ని విషయాల్లో నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. అప్పటికే ఆయన ఏం చేయాలనుకుంటున్నాడో నిర్ణయించుకున్నాడని నాకు అర్థమైంది. కలిసి పనిచేసే అవకాశం లేదని అప్పుడే అనిపించింది' అని గిలెస్పీ తెలిపాడు.'ఆఖిబ్‌కు పీసీబీ ఛైర్మన్, బోర్డు మద్దతు ఉంది. అందుకే తనను ఎవరూ ఏమీ చేయలేరనే ధైర్యంతో వ్యవహరించాడు. అతడు ఇతరుల అభిప్రాయాలు, ఆలోచనలు తీసుకునే సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ కాదు. అలాంటి వాతావరణంలో నేను పని చేయాలనుకోలేదు. ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్‌లో జరుగుతున్నది చూస్తుంటే బాధగా ఉంది. పాక్ క్రికెట్ అసలు సమస్య ఆఖిబ్ జావెద్. ఆయన అక్కడ ఉన్నంతకాలం పాకిస్థాన్ క్రికెట్ అభివృద్ధి చెందదు. బోర్డులో ఉన్న ఛైర్మన్లు, అధికారులు కెప్టెన్‌ను ఎంపిక చేయడం అర్థరహితం. సరైన కోచ్‌ను నియమించాలి. అతడికి కొంత సమయం ఇవ్వాలి. పరిస్థితులు కుదుటపడిన తర్వాత కోచ్‌నే కెప్టెన్‌ను ఎంపిక చేసుకునే అవకాశం ఇవ్వాలి. అక్కడి నుంచి పాకిస్థాన్ క్రికెట్‌ను పునర్నిర్మించాలి. ప్రస్తుతం మాత్రం జట్టు ఎటూ ముందుకు వెళ్లడం లేదు' అని గిలెస్పీ వ్యాఖ్యానించాడు.



అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్.. వాషింగ్టన్ సుందర్ ఫిట్



అఫ్గానిస్థాన్‌తో జరగనున్న మూడు టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు కాస్త ఊరట లభించింది. యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. ఈ మేరకు బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ అధికారికంగా ప్రకటించింది. దీంతో సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీఅఫ్గానిస్థాన్‌తో తొలి టీ20కి మరో నాలుగు రోజులే ఉన్నప్పటికీ బుమ్రా ఇంకా మ్యాచ్ సిమ్యులేషన్ పూర్తి చేయలేదు. సెప్టెంబరు 9న అతడు ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అది పూర్తయ్యాకే బుమ్రాను సిరీస్‌కు పంపించాలా? వద్దా? అనే దానిపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకోనుంది. బుమ్రాతో పాటు హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డిల ఫిట్‌నెస్‌పైనా బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇద్దరూ ఇప్పటికే ఫిట్‌నెస్ టెస్టులు, మ్యాచ్ సిమ్యులేషన్ పూర్తి చేశారు. అయినప్పటికీ వారిని ఇంకా పూర్తిగా ఫిట్‌గా ప్రకటించలేదు. సెప్టెంబరు 9 సాయంత్రానికి తుది ఫిట్‌నెస్ నివేదిక వెలువడే అవకాశం ఉంది.ఐర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్‌ల్లో కలిపి భారత్ వరుసగా ఆరు టీ20 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. దీంతో అఫ్గాన్‌తో సిరీస్‌కు సెలెక్టర్లు అందుబాటులో ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేశారు. అయితే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మాత్రం ఈ సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. ఈ ఏడాది ఆరంభంలో జరిగిన ఐపీఎల్‌లో గాయపడిన అతడు.. కాలి కండరాల సమస్య నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు.

అఫ్గాన్-భారత్ టీ20 సిరీస్.. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌కు టీవీ ప్రసార హక్కులు



మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ సెప్టెంబరు 13 నుంచి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన టెలివిజన్ ప్రసార హక్కులను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ దక్కించుకుంది. దీంతో భారత్‌తో పాటు నేపాల్, మాల్దీవులు, భూటాన్‌లోని క్రికెట్ అభిమానులు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం ఉంది. కాగా మూడు మ్యాచ్‌లూ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరగనున్నాయి.భారత్-అఫ్గాన్ టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. కాగా డిజిటల్ స్ట్రీమింగ్‌కు సంబంధించిన వివరాలను అధికారిక ప్రసార సంస్థ ప్రకటించాల్సి ఉంది. 'అఫ్గానిస్థాన్-భారత్ టీ20 సిరీస్‌తో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ క్రికెట్ పోర్ట్‌ఫోలియో మరింత బలోపేతమవుతోంది. ఇరు జట్లు దూకుడైన, వినోదాత్మక టీ20 క్రికెట్ ఆడతాయి. మూడు మ్యాచ్‌లు కూడా హోరాహోరీగా సాగుతాయని భావిస్తున్నాం' అని సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా చీఫ్ రెవెన్యూ ఆఫీసర్, స్పోర్ట్స్ అండ్ ఇంటర్నేషనల్ బిజినెస్ హెడ్ రాజేశ్ కౌల్ తెలిపారు.

ట్రేడ్ రూమర్లకు చెక్.. భవిష్యత్తుపై కేఎల్ రాహుల్ క్లారిటీ



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ తన భవిష్యత్తుపై క్లారిటీ ఇచ్చాడు. ఢిల్లీ నుంచి రాహుల్ ట్రేడ్ అవుతాడంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆ రూమర్లకు తాజాగా అతడు చెక్ పెట్టాడు. వచ్చే సీజన్‌లోనూ డీసీ తరఫునే ఆడనున్నట్లు పరోక్షంగా స్పష్టం చేశాడు. ఢిల్లీ కో-ఓనర్ చేసిన ఓ పోస్ట్‌కు రాహుల్ ఎక్స్‌లో రిప్లై ఇచ్చాడు.ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్.. రాహుల్‌ను ప్రశంసిస్తూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశాడు. 'కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు క్లచ్ ప్లేయర్. నాకు తెలిసిన అత్యంత మంచి వ్యక్తుల్లో అతడొకడు. ఎప్పుడూ తనకంటే జట్టుకే ప్రాధాన్యం ఇస్తాడు. మనకు ఇంకా పూర్తి చేయాల్సిన పని చాలా ఉంది. కలిసి కష్టపడి ఢిల్లీని గర్వపడేలా చేద్దాం" అంటూ జిందాల్ రాసుకొచ్చాడు. దీనికి రాహుల్ స్పందిస్తూ.. 'థ్యాంక్యూ.. వచ్చే సీజన్ కోసం ఎదురుచూస్తున్నా' అని బదులిచ్చాడు. దీంతో 2027 సీజన్‌లోనూ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీలోనే కనిపించనున్నాడని దాదాపు స్పష్టమైంది. 2025 ఐపీఎల్ సీజన్‌కు ముందు రూ. 14 కోట్లకు రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత రెండు సీజన్లలోనూ అతడు అదరగొట్టాడు. 2025లో 539 పరుగులు చేసిన రాహుల్.. 2026 సీజన్‌లో 593 పరుగులు సాధించాడు. అంతకుముందు పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన రాహుల్.. ఆ తర్వాత మూడు సీజన్ల పాటు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు నాయకత్వం వహించిన సంగతి తెలిసిందే.మరోవైపు ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య విషయంలోనూ ట్రేడ్ ఊహాగానాలకు తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. హార్దిక్‌ను మరో ఫ్రాంచైజీకి పంపేందుకు చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వచ్చినప్పటికీ.. ఇప్పటివరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదని తెలుస్తోంది. హార్దిక్‌కు సరైన డీల్ దొరకకపోవడంతో అతడు 2027 సీజన్‌లోనూ ముంబై ఇండియన్స్‌తోనే కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ముంబై జట్టులో కెప్టెన్సీ మార్పు మాత్రం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. కెప్టెన్సీకి సంబంధించిన నిర్ణయ ప్రక్రియలో రోహిత్ శర్మ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

గిల్‌పై ప్రతీకారం తీర్చుకున్న అభిషేక్ శర్మ..




భారత స్టార్ యువ ప్లేయర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ ఇప్పుడు ప్రత్యర్థులుగా మారారు. పంజాబ్ క్రికెట్ క్లబ్ నుంచే ఎదిగిన ఈ ఇద్దరూ.. షేర్-ఏ-పంజాబ్ టీ20 లీగ్‌లో ఆడుతున్న సంగతి తెలిసిందే. ఫజిల్కా ఫాల్కన్స్, అమృత్‌సర్ సూర్మాస్ మ్యాచ్‌లో ఈ ఇద్దరి మధ్య ఆసక్తికర పోరు నడిచింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అభిషేక్ శర్మ బౌలింగ్‌లో గిల్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. పదో ఓవర్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన గిల్.. ఆ తర్వాతి బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా బౌండరీకి తరలించాడు. ఐదో బంతికి మరోసారి సిక్స్ కొట్టి ఓవర్‌లో 6, 4, 6తో హోరెత్తించాడు. అయితే చివరి బంతికి అభిషేక్ అదిరిపోయే రీతిలో ప్రతీకారం తీర్చుకున్నాడు. మరో భారీ షాట్‌కు ప్రయత్నించిన గిల్.. బౌండరీ లైన్ వద్ద ఉన్న నమన్ ధీర్ చేతికి చిక్కాడు. దీంతో 35 బంతుల్లో 67 పరుగుల వద్ద గిల్ పెవిలియన్ చేరాడు. ఫజిల్కా ఫాల్కన్స్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లకు 191 పరుగులు చేసింది.192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అమృత్‌సర్‌కు అభిషేక్ శర్మ, సహజ్ ధావన్ శుభారంభం అందించారు. ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 79 పరుగులు జోడించారు. అభిషేక్ కేవలం 15 బంతుల్లోనే 49 పరుగులు చేశాడు. ఆ తర్వాత ఫజిల్కా బౌలర్లు పుంజుకుని వరుసగా వికెట్లు తీసినప్పటికీ.. అమృత్‌సర్ జట్టు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

రోహిత్, కోహ్లీ వన్డే ప్రపంచ కప్ ఆడతారని చెప్పడం తొందరపాటు: ఆశిష్ నెహ్రా

భారత సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20, టెస్టు ఫార్మాట్లకు వీడ్కోలు పలికి వన్డేల్లోనే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రానున్న 2027 ప్రపంచ కప్ లక్ష్యంగా ఈ ఇద్దరూ శ్రమిస్తున్నారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్ యువ ప్లేయర్ల వైపే మొగ్గు చూపుతున్న నేపథ్యంలో.. జట్టులో రో-కోకు అవకాశం దక్కుతుందా? అనేది ప్రస్తుత చర్చ. ఇదే విషయంపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆశిష్ నెహ్రా స్పందించాడు. ప్రపంచ కప్‌లో రో-కో ఆడుతారా? లేదా? అని ఇప్పుడే చెప్పడం తొందరపాటేనని వెల్లడించాడు.'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే వన్డే జట్టులో చోటు కోసం పోటీ పడుతున్నారు. వారి ప్రస్తుత ఫామ్, రాబోయే రోజుల్లో ప్రదర్శన బట్టి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉండనుంది. వన్డే ప్రపంచ కప్ 2027కు ఇంకా 13 నెలల సమయం ఉంది. ఇది చాలా ఎక్కువ సమయం. విరాట్, రోహిత్ ప్రపంచ కప్‌లో ఆడుతారని ఇప్పుడే చెప్పడం తొందరపాటే అవుతుంది. 13 నెలల సమయంలో ఏదైనా జరగొచ్చు. భారత క్రికెట్‌లోనే కాదు.. ఏ క్రీడలోనైనా చివరి నిమిషంలో పరిస్థితులు మారిపోతుంటాయి. వాళ్లు బాగా ఆడుతూ, మంచి ప్రదర్శనలు ఇస్తుంటే జట్టులో ఎందుకు ఉండకూడదు? అయితే ఈ ఆటగాళ్ల విషయంలో నిర్ణయం తీసుకోవడం ఏ కోచ్, కెప్టెన్‌కైనా అంత సులభం కాదు. వాళ్లు గతంలో ఏం సాధించారో మనందరికీ తెలుసు. దాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రో-కో విషయంలో వయసు అనేది ఒక సంఖ్య మాత్రమే.

సినిమా

టాక్సిక్ ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్..



రాకింగ్ స్టార్ యష్ నటించిన టాక్సిక్ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జర్నీని కొనసాగిస్తున్నది. ఈ చిత్రం కన్నడ, హిందీ భాషల్లో భారీ వసూళ్లను సాధిస్తున్నది. అయితే గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తొలుత కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేశారు. అయితే ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేయకుండా నిర్ణయం తీసుకొన్నారు. అయితే దాదాపు రెండో వారంలో ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేసేందుకు సిద్దమయ్యారు. భారతీయ సినిమా రంగంలో అగ్రతారలు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యుమా ఖురేషి, రుక్మిణి వసంత్ నటించిన ఈ సినిమాను దక్షిణాదిలో అగ్ర సినీ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కే నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్‌ను వాయిదా వేశారు. టాక్సిక్ విషయానికి వస్తే.. ఈ సినిమాను ఒరిజినల్‌గా కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో షూట్ చేశారు. దానిని తమిళం, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లోకి డబ్ చేసి విడుదల చేశారు. అయితే ఇంగ్లీష్ భాషలో రూపొందించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడంతో రిలీజ్ వాయిదా పడిందని చిత్ర యూనిట్ వెల్లడించింది. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను సెప్టెంబర్ 4వ తేదీన రిలీజ్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. పరిమితమైన లోకేషన్లు అంటే.. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కొచ్చి, తిరువనంతపురం, ఇతర ప్రాంతాల్లో రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌కు రీ సెన్సార్ చేసినట్టు తెలిసింది. వాస్తవానికి ఈ సినిమా ఇండియన్ లాంగ్వేజ్ రన్ టైమ్ విషయానికి వస్తే.. ఈ చిత్రం నిడివి 3 గంటల 14 నిమిషాలు. అంటే.. 194 నిమిషాల రన్ టైమ్‌తో రిలీజ్ చేశారు. కానీ ఇంగ్లీష్ వెర్షన్ విషయానికి వస్తే.. భారీగా కోత పెట్టారు. ఇంగ్లీష్ వెర్షన్‌లో 17 నిమిషాల సన్నివేశాలను తొలగించారు. అంటే ఫైనల్ కట్ 2 గంటల 57 నిమిషాలు అంటే.. 177 నిమిషాల రన్ టైమ్‌తో విడుదల చేస్తున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. ఇదిలా ఉండగా,భారతీయ భాషల్లో రిలీజైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 300 కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. ఇండియాలో 280 కోట్లకుపైగా గ్రాస్, 235 కోట్ల రూపాయల నెట్ వసూళ్లను సాధించింది. ఓవర్సీస్‌లో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే.. ఇంకా భారీగా వందల కోట్లు రాబట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్



కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా



'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా కనిపిస్తోంది

రోమాంచకంపై మహేశ్ బాబు వ్యాఖ్యలు యువ హీరో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన లెటేస్ట్ మూవీ 'రోమాంచకం'. వేణు గోపాల్ రెడ్డి రచన, దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరించారు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే యూత్‌లో ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికే ప్రీమియర్స్ తర్వాత సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వస్తుండగా.. సూపర్ స్టార్ మహేశ్ బాబు చేసిన ఓ పోస్టు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'రోమాంచకం'చూసిన అనంతరం మహేశ్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా, ప్రామిసింగ్‌గా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా సహా మూవీ టీం మొత్తానికి మహేశ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌లో టీమ్ పెట్టిన ప్రేమ, ప్యాషన్, హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తున్నాయని మహేశ్ ప్రశంసించారు. ఇంత కష్టపడి రూపొందించిన సినిమాకు తగిన ఫలితం తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒక యంగ్ టీమ్ చేసిన ప్రయత్నాన్ని సూపర్ స్టార్ ఈ స్థాయిలో ప్రశంసించడం సినిమాకు మంచి బూస్ట్‌గా మారింది. మహేశ్ బాబు చేసిన ఈ పోస్టుకు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా స్పందించారు. తమ సినిమాను ప్రశంసిస్తూ, చిత్రబృందాన్ని ప్రోత్సహించినందుకు మహేశ్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సోషల్ మీడియా సంభాషణ కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. సుమంత్ ప్రభాస్, అనంతిక జంటగా నటించిన ఈ సినిమా రొమాంటిక్, కామెడీ అంశాలతో తెరకెక్కింది. సుమంత్ ప్రభాస్‌కు 'మేమ్ ఫేమస్' తర్వాత ఇది మరో కీలక చిత్రం కాగా.. అనంతిక ఇప్పటికే తన నటనతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంది. వేణు గోపాల్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు వాసుకి వైభవ్ సంగీతం అందించారు. ఇక సినిమాలో ఉపేంద్ర లిమయే, వెంకటేశ్ కాకుమాను, నరేంద్ర రవి, మణి ఏగుర్ల, సాయి సోహన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాపై మొదటి నుంచీ ఆసక్తిని పెంచాయి. ఈ సినిమాపై



మహేష్ బాబు'ఎంటర్టైనింగ్ అండ్ ప్రామిసింగ్' అనే పాజిటివ్ కామెంట్ మూవీ మేకర్స్ కి మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసించిన 'రోమాంచకం' థియేటర్లలో ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో, సుమంత్ ప్రభాస్-అనంతిక జోడీ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.


మాస్ స్టెప్పులతో అదరగొట్టిన శ్రీముఖి

సోషల్ మీడియాను ప్రస్తుతం ఓ ఊపు ఊపేస్తున్న తెలంగాణ జానపదం 'యేషనాగుల కట్టమీద'. నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో ఈ పాటను కొత్తగా రీమిక్స్ చేయడంతో దీనికి విపరీతమైన క్రేజ్ వచ్చింది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ప్రతీ ఒక్కరూ ఈ పాట బీట్‌కు స్టెప్పులేస్తూ రీల్స్ చేస్తున్నారు. తాజాగా ఈ ట్రెండింగ్‌లో స్టార్ యాంకర్ శ్రీముఖి కూడా చేరిపోయారు. తనదైన స్టైల్లో మాస్ స్టెప్పులేసి సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. జిమ్‌లో వర్కవుట్ల మధ్య 'యేషనాగుల కట్టమీద' పాటకు శ్రీముఖి ఎంతో ఎనర్జీతో డ్యాన్స్ చేశారు. వైట్ టీషర్ట్, బ్లూ మినీ షార్ట్స్‌లో కనిపించిన ఆమె, పాటలోని మాస్ బీట్‌కు తగ్గట్టుగా అదిరిపోయే స్టెప్పులతో ఆకట్టుకున్నారు. 'సెప్టెంబర్ ఎనర్జీ' అనే క్యాప్షన్‌తో ఈ డ్యాన్స్ వీడియోను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. పోస్ట్ చేసిన కొద్ది గంటల్లోనే ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీముఖి డ్యాన్స్ చూసిన నెటిజన్లు ఆమె ఎనర్జీకి ఫిదా అవుతున్నారు. 'బుల్లితెర రాములమ్మ అదరగొట్టేసింది', 'మాస్ స్టెప్పులతో ఇరగదీశారు', 'మీ ఎనర్జీ లెవల్స్ వేరే లెవల్' అంటూ కామెంట్ల రూపంలో ప్రశంసలు కురిపిస్తున్నారు. పాటలోని ఊపుకు శ్రీముఖి పెర్ఫార్మెన్స్ సరిగ్గా సరిపోయిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కొన్నేళ్ల నాటి ఈ జానపద గీతాన్ని 'ది ప్యారడైజ్' చిత్ర బృందం అద్భుతంగా తెరకెక్కించింది. తెలంగాణ జానపద సాహిత్యంలోని కమ్మదనం, దుమ్మురేపే మాస్ బీట్‌కు నాని, కీర్తి సురేశ్ ఎనర్జిటిక్ స్టెప్పులు తోడవడంతో యూట్యూబ్‌లో, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పాట ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. ప్రస్తుతం శ్రీముఖి బుల్లితెరపై టాప్ యాంకర్‌గా బిజీగా ఉన్నారు. 'ఆదివారం విత్ స్టార్ మా పరివారం', 'బిగ్ బాస్ అగ్ని పరీక్ష' వంటి విజయవంతమైన షోలకు హోస్ట్‌గా వ్యవహరించారు. టీవీ కార్యక్రమాలతో పాటు సినిమా ఈవెంట్లు, అప్పుడప్పుడు సినిమాల్లో నటిస్తూ కెరీర్‌లో



దూసుకుపోతున్నారు.

దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ సీక్వెల్



మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్, డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'లక్కీ భాస్కర్' . ఓ సాధారణ బ్యాంక్ ఉద్యోగి మనీ లాండరింగ్, హవాలా ద్వారా ఎలా కోటీశ్వరుడిగా మారారు? తనను స్కామ్‌లో ఇరికించాలనుకున్న వారినే ఎలా ఇరికించి దేశం దాటేశారు? అనేదే ప్రధానాంశంగా సినిమా రూపొందించారు. ఈ మూవీ క్లైమాక్స్‌లోనే సీక్వెల్ ఉంటుందనే హింట్ ఇచ్చారు. త్వరలోనే లక్కీ భాస్కర్ సీక్వెల్ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు డైరెక్టర్ వెంకీ అట్లూరి. 'చాలా మంది లక్కీభాస్కర్ 2 ఎప్పుడు అని అడుగుతున్నారు. సీక్వెల్ మరింత పవర్ ఫుల్ స్టోరీతో రాబోతోంది.' అని చెప్పారు. దుల్కర్ సల్మాన్ సైతం లక్కీ భాస్కర్ సీక్వెల్ కోసం తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు తాను ఏ మూవీ ఈవెంట్స్‌కు వటబల్లినా లక్కీ భాస్కర్ సీక్వెల్ కోసం వెళ్లానని... ప్రతీ ఒక్కరికీ ఆ స్టోరీ బాగా కనెక్ట్ అయ్యిందని తెలిపారు. ఫస్ట్ పార్ట్‌లో 100 కోట్ల స్కామ్‌కు పాల్పడిన వ్యక్తిగా హర్షద్ మెహతా రోల్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. ఫేక్ బీఆర్స్‌తో బ్యాంక్ నగదును స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసి భారీ కుంభకోణానికి పాల్పడిన తీరును చూపించారు. అయితే, ఆయన ఎవరు అనేది రివీల్ చేయలేదు. సీక్వెల్‌లో హర్షద్ మెహతా బ్యాగ్రౌండ్‌తో పాటు సీబీఐ ఎంక్వైరీ, భారీ స్కామ్ నుంచి తప్పించుకున్న లక్కీ భాస్కర్ మళ్లీ ఇండియాకి తిరిగివచ్చాడా? ఆ తర్వాత ఏం జరిగింది? అనేదే చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఫస్ట్ పార్ట్ క్లైమాక్స్‌లో సూపర్ హింట్ ఇస్తూనే సీక్వెల్ స్టోరీపైనా క్లారిటీ ఇచ్చారు. ఫస్ట్ పార్ట్‌లో దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించారు. సాయి కుమార్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందించారు. సీక్వెల్‌లో మరిన్ని రోల్స్ యాడ్ కానున్నట్లు సమాచారం.

200 కోట్ల మార్క్ దాటిన 'ఆవారాపన్-2'

ఇమ్రాన్ హష్మి, దిశా పటానీ జంటగా దర్శకుడు నితిన్ కక్కర్ తెరకెక్కించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ఆవారాపన్ -2' బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణతో ఏకంగా రూ. 200 కోట్లకు పైగా వసూళ్లు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న దిశా పటానీ తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రేక్షకులందరూ ఎప్పటికీ గుర్తుంచుకునే ఒక అద్భుతమైన కథను చెప్పే ఈ ప్రయాణంలో, ఇంత మంచి మనసున్న వ్యక్తులతో కలిసి పనిచేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక బృందంలో భాగం కావడం ఒక గౌరవంగా భావిస్తున్నానని, 'ఆవారాపన్-2' చిత్రంపై ప్రేక్షకులు కురిపిస్తున్న అపారమైన ప్రేమకు ఎల్లప్పుడూ కృతజ్ఞురాలినై ఉంటానని తెలిపారు. ఈ స్థాయిలో ప్రేక్షకుల ఆదరణ లభించడం తన అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. 2007లో మోహిత్ సూరి దర్శకత్వంలో ఇమ్రాన్ హష్మి, శ్రియా శరణ్ జంటగా వచ్చిన 'ఆవారాపన్' చిత్రం రూ. 18 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి కేవలం రూ. 12 కోట్లు మాత్రమే రాబట్టి ఆ సమయంలో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వచ్చిన దీని సీక్వెల్ 'ఆవారాపన్-2' మాత్రం రూ. 200 కోట్ల మార్కును దాటి ఘన విజయం సాధించింది.



Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844